RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# శాదీఖాన అభివృద్ధికి 17 లక్షలు



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ నియోజకవర్గంలో మైనారిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.
మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని 13వ వార్డులో శాదీఖాన ప్రహరీ అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు.
ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ శాదీఖాన ప్రహరీ నిర్మాణానికి ప్రత్యేక నిధుల నుంచి రూ.17 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పారు.

నిధులు కేటాయించిన ప్రభుత్వానికి మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3, ఏపీఏలో టీబీజీకేఎస్‌లో భారీ చేరికలు

- మెడికల్ బోర్డు, వారసత్వ ఉద్యోగాలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికుల ఆగ్రహం
- రెండేళ్లు వృథా చేసి.. వాలిడేషన్ సక్రమంగా జరగడం లేదని ఆరోపణలు

**సింగరేణి జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని ఏఎల్‌పీ గనిలో టీబీజీకేఎస్‌లో వివిధ కార్మిక సంఘాలకు చెందిన పలువురు కార్మికులు భారీగా చేరారు. టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులు సంఘంలో చేరారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు, మెడికల్ బోర్డు, వారసత్వ ఉద్యోగాల అంశాల పై నాయకులు మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో మెడికల్ బోర్డు ద్వారా సుమారు 80 శాతం వరకు మెడికల్ వాలిడేషన్ జరిగేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్ల కాలాన్ని వృథా చేసిందని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. తాజాగా మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తున్నప్పటికీ మెడికల్ వాలిడేషన్ ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని విమర్శించారు.ఎన్నికల సమయంలో కార్మికులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని నాయకులు ఆరోపించారు. సింగరేణి కార్మిక కుటుంబాలు ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేస్తే, ప్రస్తుతం అదే కుటుంబాలను నట్టేట ముంచే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కార్మికుల హక్కుగా ఉన్న వారసత్వ ఉద్యోగాల విషయంలో జాతీయ కార్మిక సంఘాలు అన్యాయం చేశాయని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.యువ కార్మికులకు ఉద్యోగాల కల్పనలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తమ కుటుంబాలకు భరోసా కల్పించాయని కార్మికులు పేర్కొన్నారు. తమ సమస్యలను తమ సమస్యలుగా భావిస్తూ హక్కుల కోసం పోరాడే సంఘం కావాలనే ఉద్దేశంతోనే టీబీజీకేఎస్‌లో చేరుతున్నామని తెలిపారు.



**శ్రీధర్‌బాబుపై విమర్శలు**

మేనిఫెస్టో ఇన్‌చార్జిగా, ప్రభుత్వంలో కీలక స్థాయిలో ఉన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కార్మిక ఓట్ల తో గెలిచి సింగరేణి కార్మికుల సమస్యలపై తగిన స్థాయిలో స్పందించడం లేదని నాయకులు విమర్శించారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు, మెడికల్ వాలిడేషన్, వారసత్వ ఉద్యోగాల అంశాలపై కార్మికుల తరపున ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.మెడికల్ వాలిడేషన్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని నాయకులు హెచ్చరించారు. వివిధ కార్మిక సంఘాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరడం కార్మికుల్లో సంఘంపై పెరుగుతున్న నమ్మకానికి ప్రతీకగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల ఐక్యతే బలమని, హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# బీసీ స్మశాన వాటికల అభివృద్ధికి 5 కోట్లు కేటాయించాలి



**వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తాండూరు పరిధిలోని బీసీ స్మశాన వాటికల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు కేటాయించాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కందుకూరి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 16 బీసీ కుల సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు,యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బీసీ స్మశాన వాటికల అభివృద్ధికి సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే 16 బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని నాయకులు ప్రకటించారు.

# 108, 102 అంబులెన్స్ సేవలపై ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి,(జోర్దార్ ప్రతినిధి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 108, 102 అంబులెన్స్ సేవలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మేనేజర్ శివకుమార్, జిల్లా మేనేజర్ రాజు, స్పెషల్ ఆడిటర్ కిషోర్ అంబులెన్స్‌లలో మందులు, వైద్య పరికరాలు, అత్యవసర సామగ్రిని పరిశీలించారు. 108కు కాల్ వచ్చిన వెంటనే స్పందించి 30 సెకన్లలోపు అంబులెన్స్‌ను ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు.గోల్డెన్ అవర్‌లో రోగులకు ప్రాథమిక వైద్యం అందిస్తూ, మర్యాదగా వ్యవహరించి నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. 102 సేవలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. తనిఖీలో 108, 102 సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు బ్యూటీ వెల్‌నెస్‌పై వృత్తి శిక్షణ




**ముత్తారం,(జోర్దార్ ప్రతినిధి)**ముత్తారం మండలం దర్యాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్‌నెస్ వృత్తి విద్యా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన బ్యూటీ, వెల్‌నెస్ రంగ నిపుణురాలు అభినయ విద్యార్థులకు థియరీతో పాటు ప్రాక్టికల్ శిక్షణ అందించారు.వ్యక్తిగత గ్రూమింగ్, పరిశుభ్రత, వెల్‌నెస్, ప్రొఫెషనల్ ఎటికెట్, ప్రాథమిక నైపుణ్యాలు, కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని ప్రాక్టికల్ సెషన్లలో చురుకుగా శిక్షణ పొందారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. సంతోష్ కుమార్ కేసరి, వృత్తి విద్యా శిక్షకురాలు రత్న గోలి, ఉపాధ్యాయులు అభినందించారు. వృత్తి నైపుణ్యాల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో స్వయం ఉపాధి, ఫ్రీలాన్సింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.

# కొంకల పాఠశాలలో ఆరోగ్య పాఠశాల

**జోగులాంబ గద్వాల్,(జోర్దార్ ప్రతినిధి)**కొంకల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఆరోగ్య పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతిరోజూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు శారీరక వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి




**హనుమకొండ,(జోర్దార్ ప్రతినిధి)**మత్తు పదార్థాలకు యువత ఆకర్షితులు కాకుండా పూర్తిగా దూరంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సూచించారు.
సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు.
యువత లక్ష్యసాధనపై దృష్టి సారించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా చైతన్యం కల్పించాలని కోరారు.
ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సంచాలకులు ఆచార్య ఈసం నారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్,నార్కోటిక్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌స్వామి తదితరులు మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన పరిణామాలను వివరించారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్ట ర్ శ్రీదేవి,డాక్టర్ శ్రీలత,డాక్టర్ రమేష్,డాక్టర్ చందర్, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం తరలింపుపై ఆగ్రహం



**అలంపూర్,జోర్దార్ ప్రతినిధి:**అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని డంపింగ్ యార్డుకు తరలించడం, అనంతరం విగ్రహం ధ్వంసమైనట్లు ఆరోపణలు రావడంపై పలువురు రాజకీయ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని డంపింగ్ యార్డుకు తరలించడం, అది ధ్వంసమైనట్లు ఆరోపణలు రావడం బాధాకరమన్నారు. ఘటనకు కారణమైన పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెలికాం అడ్వైజర్ కమిటీ మాజీ సభ్యుడు మహమ్మద్ ఇస్మాయిల్, నాయకులు రాజు, రజినీ బాబు,కా మేశ్వర్ రెడ్డి, పెద్దబాబు, నరసింహ, ధర్మరాజు మక్తర్,సురేష్, శేఖర్,బుచ్చన్న,హర్షద్ తది తరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ-3లో అక్రమ కట్టడాలకు అధికారుల అండా?

- సెంటనరీ కాలనీలో నిర్మాణాలపై ఆరోపణలు.. లాంగ్‌స్టాండింగ్ అధికారులను బదిలీ చేయాలి
- బీజేపీ నేత, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్



**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి ఆర్జీ-3 ఏరియా పరిధిలోని సెంటనరీ కాలనీలో అక్రమ కట్టడాలు, నిర్మాణాలకు అధికారులు అండగా నిలుస్తున్నారంటూ బీజేపీ నేత, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. ప్రధాన రహదారి వెంట, వాణిజ్య సముదాయాల కూడళ్లలో అనుమతులు లేకుండా నిర్మాణాలు, షాపుల కోసం షటర్ల ఏర్పాటు జరుగుతున్నా సింగరేణి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆర్జీ-3 ఏరియాలో కీలక పాత్రలో ఉన్న ఓ అధికారి "నేనే రాజు.. నేనే మంత్రి" అన్న చందంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోందని శ్రీనివాస్ అన్నారు. అధికారులపై పర్యవేక్షణ కొరవడటం, లాంగ్‌స్టాండింగ్ అధికారుల కొనసాగింపు కారణంగానే అక్రమ నిర్మాణాలకు అవకాశం ఏర్పడుతోందని ఆరోపించారు.
కొంతమంది స్థానిక నాయకులు, అధికారులు పరస్పర లావాదేవీలతో అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని కోరారు.ఏళ్ల తరబడి ఒకే ప్రాంతంలో కొనసాగుతున్న లాంగ్‌స్టాండింగ్ అధికారులను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. సెంటనరీ కాలనీ, హోటల్ పాయింట్ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని కోరారు.ఏళ్లుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న సింగరేణి కార్మికులు, భూనిర్వాసితుల కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించకుండా సింగరేణి ఆస్తులు, భూముల విషయంలో అక్రమాలకు తావివ్వడం సరికాదన్నారు. అక్రమ కట్టడాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత.. సంపూర్ణ ఆరోగ్యం

- ఆరోగ్యకరమైన జీవనం కోసం నిత్యం ధ్యానం చేయాలి
- బీసీ జేఏసీ నాయకులు

**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో జ్ఞానబోధకుడు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో,తాళ్లపల్లి రమేష్ సహకారంతో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చింత అనిల్ కుమార్ గత కొన్ని నెలలుగా పట్టణంలో ధ్యాన కార్యక్రమాలు నిర్వహించడంఅభినందనీయమన్నారు.ధ్యానం మానసిక ప్రశాంతతను కల్పించడంతో పాటు శారీరక ఆరోగ్యానికి కూడా దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవన విధానం, కలుషిత వాతావరణం నేపథ్యంలో ప్రజలు ధ్యానం పట్ల ఆసక్తి పెంచుకుని ప్రతిరోజూ ధ్యానం చేయాలని సూచించారు.



కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ప్రతిరోజూ నిర్వహించే ధ్యాన కార్యక్ర మాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మానసిక,శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకో వాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మామునూరి ప్రవీణ్ కుమార్,కొలిపాక క్రాంతికుమార్,ఆకుల సదానందం, కన్నెబోయిన రాజయ్య,షీలా రాజేంద్రప్రసాద్, బజాజ్ ఈదులకంటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేయూ పార్ట్‌టైం నియామకాల్లో రోస్టర్ రగడ!

- రోస్టర్ పట్టికలో 28-ఈ.డబ్ల్యూ.ఎస్ ఏది?
- రిజిస్ట్రార్ ఉత్తర్వులో ఆ పాయింట్ ఎలా వచ్చింది?
- అధికారిక పత్రాల్లోనే కనిపిస్తున్న వ్యత్యాసం.. సమాధానం చెప్పాల్సిన యూనివర్సిటీ అధికారులు!

**జోర్దార్ వరంగల్ ప్రతినిధి:**కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో పార్ట్‌టైం అధ్యాపకుల నియామకాల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. నోటిఫికేషన్‌కు సంబంధించిన రోస్టర్ పట్టికలో కనిపించని 28–ఈ.డబ్ల్యూ.ఎస్ పాయింట్‌పై, రిజిస్ట్రార్ కార్యాలయం జారీ చేసిన ఉత్తర్వులో ఒక అధ్యాపకుడి నియామకాన్ని పేర్కొనడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై గతంలో తలెత్తిన సందేహాలకు తాజాగా వెలుగులోకి వచ్చిన అధికారిక పత్రాలు (నోటిఫికేషన్, నియామక ఉత్తర్వులు) మరింత ప్రాధాన్యతను తెచ్చాయి.

**రోస్టర్ పట్టికలో 28-ఈ.డబ్ల్యూ.ఎస్ ఎక్కడ?**

భౌతిక శాస్త్ర విభాగంలో ఎనిమిది పార్ట్‌టైం అధ్యాపక పోస్టుల భర్తీకి 2026 ఫిబ్రవరి 18న నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన రోస్టర్ పట్టికలో బ్యాక్‌లాగ్, క్యారీ ఫార్వర్డ్ పాయింట్లతో పాటు రన్నింగ్ రోస్టర్ పాయింట్‌ను పేర్కొన్నారు. పట్టికలో 04–బీ.సీ.–ఏ, 08–ఎస్టీ, 14–బీ.సీ.–సీ, 22–ఎస్సీ–జీ–త్రీ, 24–బీ.సీ.–బీ, 25–ఎస్టీ పాయింట్లు ఉండగా, రన్నింగ్ రోస్టర్ పాయింట్ 27–ఎస్సీ–జీ–టూ గా చూపించారు. అయితే, అందుబాటులో ఉన్న ఈ పట్టికలో 28–ఈ.డబ్ల్యూ.ఎస్. పాయింట్ కనిపించడం లేదు. ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది. నోటిఫికేషన్‌కు సంబంధించిన రోస్టర్ పట్టికలో లేని 28–ఈ.డెబ్ల్యూ.ఎస్ పాయింట్‌పై నియామక ప్రక్రియను ఏ ప్రాతిపదికన చేపట్టారు? ఆ పాయింట్‌ను చేర్చడానికి ప్రత్యేక అనుమతి ఏదైనా ఉందా? ఉంటే ఆ ఉత్తర్వులు ఎప్పుడు జారీ అయ్యాయి?

**రిజిస్ట్రార్ ఉత్తర్వులో 28-ఈ.డెబ్ల్యూ.ఎస్ ప్రస్తావన!**

2026 సెప్టెంబర్ 19 తేదీతో ఉన్న రిజిస్ట్రార్ కార్యాలయ పత్రంలో భౌతిక శాస్త్ర విభాగానికి సంబంధించి ఐదుగురు పార్ట్‌టైం అధ్యాపకుల



| | | | | |
|---|---|---|---|---|
| 13. | M. Pharm. Pharm. Chem-1; Ceutics-1; Cology-1; Cognosy-1; Ceutical Analysis-2) | -- | 06 | 33-ST, 44-BC-E, 45-BC-A,54-BC-A, 56-OH, 58-ST, 62-SC-G-III, 64-BC-D, 66-SC-G-II **Running Roster-Point : 68-BC-D** |
| 14. | Physical Education (including UCPE, Khammam) | -- | 06 | **Backlog/Carry forward Roster-Points:** 02-SC-G-II, 04-BC-A, 06-VH, 08-ST, 10-BC-B, 14-BC-C, 18-BC-D, 19-BC-E, 20-BC-A, 22-SC-G-III, 25-ST, 29-BC-A, 31-HH, 33-ST, 35-BC-B. **Running Roster-Point : 37-OC/Ex-Ser** |
| 15. | Physics | 08 | -- | **Backlog/Carry Forward Roster-Points:** 04-BC-A, 08-ST, 14-BC-C, 22-SC-G-III, 24-BC-B, 25-ST **Running Roster-Point : 27(SC-G-II)** |

Telangana, INDIA

PROF. V.RAMCHANDRAM
REGISTRAR

No. 900/A2/KU/2026 Date: 19/09/2026

To
The Head
Department of Physics
Kakatiya University.

Sub: Establishment –Temporary Teaching Arrangements under G.O.Rt.No.1371, dated 31/08/2025 – Selection of part time teachers through selection committee of the department concerned against the Notification - Approval for 2026-27 – Communicated – Regarding.

Ref: 1) Notification No.216/A2/KU/2026, dated 18/02/2026
2) G.O.Rt.No.1371, Finance (HRM.VII) Department, dated 31/08/2025.

-o0o-

Madam,

I am to inform that the Vice-Chancellor has accorded approval to the following new part time teaching assignments made through the departmental selection committee of your department for the academic year 2026-27, subject to concurrence of the State Government for continuation:

1. **Dr.Ch.Kamalakar (against Roster Point No. 04-BC-A)**
2. **Dr. Praveen Kumar Lavudya (against Roster Point No. 08-ST)**
3. **Dr. P. Chander Rao (against Roster Point No. 22-SC-GR-III)**
4. **Ms. Sandhya Lakkarapu (against Roster Point No. 24-BC-B)**
5. **Mr. P. Rajendar Reddy (against Roster Point No. 28-EWS)**

Therefore, you are informed to make arrangements for posting them to the college through the Departmental Committee concerned as per the requirement, subject to availability of workload (after distribution of workload as per norms to the existing regular

పేర్లు, వారి రోస్టర్ పాయింట్లను పేర్కొన్నారు. అందులో శ్రీ పి. రాజేందర్ రెడ్డిని 28–ఈ.డెబ్ల్యూ.ఎస్ రోస్టర్ పాయింట్‌కు వ్యతిరేకంగా చూపించారు. అంటే, ఒకవైపు అందుబాటులో ఉన్న రోస్టర్ పట్టికలో 28–ఈ.డెబ్ల్యూ.ఎస్ పాయింట్ కనిపించకపోగా, మరోవైపు అధికారిక ఉత్తర్వులో అదే పాయింట్‌పై అధ్యాపకుడి పేరును నమోదు చేశారు. ఈ రెండు పత్రాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విశ్వవిద్యాలయ అధికారులు వివరించాల్సిన అవసరం ఉంది.

రోస్టర్ పాయింట్‌ను మార్చారా? కొత్తగా చేర్చారా? లేక నోటిఫికేషన్‌కు సంబంధించిన పూర్తి రోస్టర్ వివరాలు మార్చారా? తెకువాల్సి ఉంది. రిజిస్ట్రార్ ఉత్తర్వులో 2026–27 విద్యా సంవత్సరానికి పార్ట్‌టైం బోధనా నియామకాల కొనసాగింపును ప్రస్తావిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ సమ్మతికి లోబడి ఉండాలనే షరతును పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, నియామకాలకు సంబంధించిన ప్రతిపాదనలు, ఎంపిక కమిటీ సిఫార్సులు, వైస్‌ఛాన్సలర్ ఆమోదం, రాష్ట్ర ప్రభుత్వ సమ్మతికి సంబంధించిన పత్రాలు ఏమిటన్నది స్పష్టం కావాలి. ముఖ్యంగా 28–ఈ.డెబ్ల్యూ.ఎస్ పాయింట్‌కు సంబంధించి ఏదైనా ప్రత్యేక ఆమోదం ఉంటే దానిని వెల్లడించాలి.

**ఎస్టీ పోస్టుల్లో ఒక్కటే భర్తీ ఎందుకు?..**

నోటిఫికేషన్‌లో ఎస్టీ కేటగిరీకి రెండు పోస్టులు ఉండగా, ముగ్గురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూకు హాజరైనట్లు సమాచారం. అయినప్పటికీ ఒక్క పోస్టునే భర్తీ చేసి, మరో పోస్టును ఖాళీగా ఉంచినట్లు వచ్చిన వివరాలపై కూడా స్పష్టత అవసరం. రెండో పోస్టును భర్తీ చేయకపోవడానికి గల కారణం ఏమిటి? అభ్యర్థుల అర్హతలు, మెరిట్, స్క్రూటినీ మార్కుల ఆధారంగా తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? ఈ వివరాలను ఎంపిక కమిటీ మినిట్స్‌తో సహా వెల్లడించాలి. ఈ వ్యవహారంలో వ్యక్తులపై ఆరోపణలు చేయడం కంటే, అధికారిక రికార్డుల ఆధారంగా నియామక ప్రక్రియను స్పష్టం చేయడం ముఖ్యం. రోస్టర్ పట్టిక, నోటిఫికేషన్, ఎంపిక కమిటీ మినిట్స్, రిజిస్ట్రార్ ఉత్తర్వు, అవసరమైన ప్రభుత్వ సమ్మతి పత్రాలను సమగ్రంగా పరిశీలిస్తేనే ఈ వ్యత్యాసానికి కారణం తెలుస్తుంది.

**కేయూ అధికారులు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు ఇవే:**

- నోటిఫికేషన్‌కు సంబంధించిన రోస్టర్ పట్టికలో 28-ఈడబ్ల్యూ పాయింట్ ఎందుకు కనిపించడం లేదు?
- శ్రీ పి. రాజేందర్ రెడ్డిని 28-ఈ.డెబ్ల్యూ.ఎస్ పాయింట్‌పై చూపించడానికి ఆధారమైన ఉత్తర్వు ఏది?
- ఈ పాయింట్‌ను చేర్చడానికి లేదా అమలు చేయడానికి ఎవరు, ఎప్పుడు ఆమోదం తెలిపారు?
- ఎంపిక కమిటీ మినిట్స్‌లో 28-ఈ.డెబ్ల్యూ.ఎస్ పాయింట్ ఎలా నమోదు చేశారు?
- ఎస్టీ కేటగిరీలో రెండు ఖాళీలకు సంబంధించి రెండో పోస్టును భర్తీ చేయకపోవడానికి కారణమేంటి?

అధికారిక పత్రాల్లో కనిపిస్తున్న ఈ వ్యత్యాసాలపై కేయూ ఉన్నతాధికారులు పూర్తి వివరాలను వెల్లడించాలి. నియామక ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా జరిగిందని నిర్ధారించే రికార్డులను అందుబాటులో ఉంచాలనీ విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

**త్వరలో.....**
**అసలు సూత్రధారులు ఎవరు?**
**ఎవరికి ఎంతెంత?**

# సింగరేణి సమస్యల పరిష్కారానికి దసరా డెడ్‌లైన్



- 12 కీలక అంశాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూల హామీ
- ఆర్జీ-3 ఓసీ-1లో ఐఎన్టీయూసీ గేట్ మీటింగ్

**రామగుండం జోర్దార్ ప్రతినిధి:**సింగరేణి కార్మికుల సమస్యలు, ఎన్నికల హామీల అమలుపై హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పలు అంశాలపై సానుకూల స్పందన లభించిందని ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ తెలిపారు. మంగళవారం ఆర్జీ–3 ఓసీ–1 గని ఆపరేషన్ సైట్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో సమావేశ వివరాలను కార్మికులకు వివరించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 35 శాతం లాభాల వాటాను దసరాలోపు కార్మికుల ఖాతాల్లో జమ చేయడం, కారుణ్య నియామకాలు, ప్రతి నెలా మెడికల్ బోర్డుల నిర్వహణ, సొంత ఇంటి పథకం, పెర్క్‌పై పన్ను మినహాయింపు, అలియాస్ నేమ్స్ సమస్యను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించడం వంటి అంశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పెండింగ్ కోర్టు, విజిలెన్స్ కేసులు, కొత్త బొగ్గు గనుల కేటాయింపు, జెన్కో––ట్రాన్స్‌కో బకాయిలు, 33 మంది వైద్యుల నియామకం తదితర మొత్తం 12 కీలక అంశాలపై దసరాలోపు నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు తిరుపతి యాదవ్ వెల్లడించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి ప్రవీణ్‌తో పాటు ప్రభాకర్ రెడ్డి, సారయ్య, నరేష్ కుమార్, వినయ్, సతీష్, రంగా దిలీప్, చిట్టబోయిన శ్రీనివాస్, కనకయ్య, జహీర్, సమ్మయ్య, ఆనంద్, గంధం శ్రీనివాస్, నాగరాజు, రవీందర్, రాజన్న, రఘు తదితర నాయకులు, ఆర్జీ–3 ఓసీ–1 కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలి
- మండల విద్యాధికారి శ్రీనివాస్



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నశాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మంగళవారం యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుగుణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎక్సైజ్ ఎస్సై పి. సురేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, వాటి నివారణ మార్గాలను వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ ఈ.శైలజ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు పిల్లలు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, తులసీదాస్, వాసుదేవ రావు, విజేందర్ రెడ్డి, మురళీమోహన్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా



**జమ్మికుంట,(జోర్దార్ ప్రతినిధి)** అనారోగ్యంతో చికిత్స పొందుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి, మాచనపల్లి, సైదాబాద్, కోరపల్లి, విలాసాగర్, తనుగుల, వావిలాల, గండ్రపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.2 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం ప్రకటించాలి



**చింతూరు,(జోర్దార్ బ్యూరో)**షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాల నియమకాల చట్టాన్ని ప్రకటించి, స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే 100 శాతం ఉద్యోగాలు భర్తీ చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. రంపచోడవరం ఐటీడీఏ ఎదుట ఆదివాసీ హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆయన మద్దతు తెలిపారు.

ఎన్నికల ముందు అరకులో సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలని కోరారు. ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను స్థానికులతో భర్తీ చేయడంతో పాటు 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు మడి మురళి, గుమ్మడి లోవ ప్రసాద్, పి.రాజ్‌కుమార్, టి.వెంకట పద్మ, పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయ భూమికీ ఎసరు బెల్లంపల్లిలో ఆగని కబ్జాలు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 30 (జోర్దార్ ప్రతినిధి)**బెల్లంపల్లి పట్టణంలో భూ కబ్జాల ఆరోపణలు కొనసాగుతున్నాయి. తాజాగా జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించిన స్థలంలో కొందరు సిమెంట్ పోల్స్ పాతి ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఈ విషయంపై తహసీల్దార్ లావుడియా కృష్ణకు సమాచారం అందించగా, ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించేందుకు మీడియా ప్రతినిధులు ప్రయత్నించినా స్పందన లభించలేదు. అధికారులు కబ్జా నిర్మాణాలను తొలగిస్తారా, లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

# గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి



**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిది:**గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సూచించారు. మంగళవారం అలంపూర్ మండలంలో డెబ్బైవ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గద్వాల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల్లో నైపుణ్యం సాధించి తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రీడల ద్వారా స్నేహపూర్వక భావాలు పెంపొందుతాయని, పట్టుదలతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.

పద్నాలుగేళ్లలోపు, పదిహేడేళ్లలోపు విభాగాల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో జిల్లాలోని పదమూడు మండలాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్, క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి

- ఏవో కళ్యాణి



**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.కళ్యాణి సూచించారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల వివరాలను నమోదు చేస్తున్నారని, అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎరువుల బుకింగ్‌కు సైతం ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు. రైతుల వివరాల నమోదు పూర్తయితే ప్రభుత్వ వ్యవసాయ సంక్షేమ పథకాల అమలులో మరింత సౌలభ్యం కలుగుతుందన్నారు. అదేవిధంగా డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వాలంటీర్ల సహకారంతో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 18 రెవెన్యూ గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పంటల కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా రైతులు తమ పంటల వివరాలను సంబంధిత వాలంటీర్లకు అందించి క్రాప్ బుకింగ్ ప్రక్రియకు సహకరించాలని కళ్యాణి కోరారు.

# ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు ఒకరోజు శిక్షణ



**హుజురాబాద్, (జోర్దార్ ప్రతినిధి)**హుజురాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో హుజురాబాద్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ప్రీ–ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లకు మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో ప్రీ–ప్రైమరీ తరగతుల నిర్వహణ, లెర్నింగ్ కార్నర్స్, స్టోరీ కార్డ్స్, క్యూ ఆర్ కోడ్ వినియోగం, విద్యార్థుల అభ్యసన ప్రమాణాలపై అవగాహన కల్పించారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్ శ్రీలత రావు, ఇల్లందుల శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు.

కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయురాలు నమిండ్ల తిరుపతమ్మ, 29 మంది ఇన్‌స్ట్రక్టర్లు, సీఆర్పీలు రాజి రెడ్డి, రవి బాబు పాల్గొన్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# శివ ప్రసాద్ సార్ లేడా....?

నిన్న మొన్నటి వరకు మనమధ్య
ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన వాడు
నవ్వుతూ నవ్విస్తూ అందరితో కలివిడిగా ఉండేవాడు
మనమధ్య ఉంటూనే మాయమయ్యాడు
ఆర్థిక ఇబ్బందులు లేనివాడు
కుటుంబ సభ్యులను అందరిని ఉన్నత స్థాయికి రావడానికి రేయింబవళ్ళు కష్టపడిన ఉత్తమ ఉపాధ్యాయుడు
తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించిన కాలాన్ని సవాలు చేసి నిలబడిన ధైర్యవంతుడు
ఎంతో మంది విద్యార్థులకు తీర్చుదిద్దిన ఉత్తమోత్తమ ఉపాధ్యాయులు
ఉపాధ్యాయులు ఎవరికి ఏ అవసరమున్న కాదనలేకుండా తన శక్తి మేరకు సహాయం చేసిన ఉదార స్వభావులు
ఉన్నతాధికారులు ఏ పనిని అప్పగించిన భక్తి శ్రద్ధలతో బాధ్యత తో పూర్తి చేసే వరకు నిద్రపోని సైనికుడు
సాంకేతిక పరిజ్ఞానం సంపూర్ణంగా కలిగి అందరికి తలలో నాలుకైనాడు
అందరూ పుడతారు మనుషులు గా కొందరే అందరి వారవుతారు అనే అక్షర సత్యం అని నిరూపించి ఆయన మనతో గడిపిన క్షణాలను నిమిషాలను గంటలను మనకే వదిలి వెళ్ళిపోయాడు
ఎంత కాలం జీవించామనేది
కాదు ముఖ్యం
ఎంత మంది
హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నమనేదే
ఇంకిపోని సంతకం
ఆయన పార్థివ దేహం చూస్తే మనం విన్న విషయం అబద్ధమయితే బాగుండు అనిపిస్తుంది
పుట్టిన వాడికి మరణం తప్పదు
ఎంతో మంది వృద్ధులు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి మరణం రాకుండా
ఎంతో భవిష్యత్తు ఉండి
ఎంతో మంది సహాయం చేసేవారిని దేవుడు తీసుకుపోవడం ఏమిటి ?
శివప్రసాద్ నామధేయం కలిగిన వాడు శివైక్యం చెంది
శివునికి ప్రసాదంగా మారిన సార్థక నామధేయుడు
( 27.09.2026 ఆదివారం సాయంత్రం ఎస్జీటీ ఉపాధ్యాయులు శివప్రసాద్ సార్ శివైక్యం కు స్పందిస్తూ.....)

డాక్టర్.ఎస్.విజయ భాస్కర్,



స్కూల్ అసిస్టెంట్ తెలుగు
ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల శాలిబండ
బహదూర్ పుర మండలం,
హైదరాబాద్.
9290826988

# వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులకు ప్రమోషన్లు

- ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు పరిష్కారం ,ముజాహిద్ హుస్సేన్



**కరీంనగర్,(జోర్దార్ ప్రతినిధి)** తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో ఏళ్లుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న అధికారులు, ఉద్యోగులకు డీపీసీ కమిటీలు ఏర్పాటు చేసి ప్రమోషన్లు కల్పించడంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ రావు, అడిషనల్ కమిషనర్ సర్వీసెస్ గీత ప్రత్యేక చొరవ చూపారని తెలంగాణ కమర్షియల్ ట్యాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.
కరీంనగర్‌లోని రాధా కాన్ఫరెన్స్ హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల డిప్యూటీ కమిషనర్ ఎం. సుబ్రహ్మణ్యం పదవీ విరమణ కార్యక్రమం జాయింట్ కమిషనర్ గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కమిషనర్ గీత మాట్లాడుతూ.. సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూర్చడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. డిప్యూటీ కమిషనర్‌గా కరీంనగర్‌లో నాలుగు నెలలు పనిచేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు.
ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఉద్యోగుల పదోన్నతులతో పాటు పదవీ విరమణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ గావస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల సీటీఓ కవిత, పెద్దపల్లి సీటీఓ చరణ్, సిరిసిల్ల సీటీఓ రాజేందర్, కరీంనగర్ సీటీఓ జై సత్యనారాయణ, డీసీటీఓలు ప్రవీణ్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలావుద్దీన్, ఏ. అనిల్‌కుమార్, మహమ్మద్ అబ్దుల్ బారీ, శ్రీను,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన



- దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

**టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ టేకుమట్ల మండల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ధనికులు రాముడిని, పేదలు శివుడిని పూజిస్తారంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజంలో విభేదాలు సృష్టించేలా ఉన్నాయని విమర్శించారు. కులాలు, ప్రాంతాల పేరుతోనే కాకుండా దేవుళ్ల ఆరాధన విషయంలోనూ ప్రజలను విడదీసే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య, జిల్లా నాయకుడు సురేందర్‌రెడ్డి, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షుడు పంజాల కుమార్ గౌడ్, జిల్లా నాయకుడు చిట్యాల విజయ్‌కుమార్‌రెడ్డి, రాజుల రాకేష్, చిలుక ప్రణీత, మంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకర్ ఢీకొని విశ్రాంత ఉద్యోగి మృతి

**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)** హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 74 ఏళ్ల విశ్రాంత ఆయుర్వేద ఉద్యోగి మృతి చెందారు. హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్కతుర్తికి చెందిన సందెల మాణిక్యం తన టీవీఎస్ జూపిటర్ స్కూటీపై హన్మకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా ఎల్లాపూర్ వద్ద ప్రమాదం జరిగింది. ఎల్కతుర్తి నుంచి హన్మకొండ వైపు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చి స్కూటీని ఢీకొట్టగ తీవ్రంగా గాయపడిన మాణిక్యం అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.
మృతుడి భార్య కృప జాకబ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు ట్యాంకర్ డ్రైవర్ జరీ అహ్మద్‌పై బీఎన్ఎస్ సెక్షన్ 106(1) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉషోదయపు వెలుగులో విలువల వెతుకులాట... 'బుధజన సమూహమునకు శుభోదయంబు'పుస్తక సమీక్ష

అభినందన పద్యం:
తే.గీ.
తేటగీతుల తేనెల దీర్చిదిద్ది
లలిత పదముల ధర్మాల వెలయఁజెప్పి
బుధజనుల నెల్ల మేల్కొల్పు పూతచరిత!
లక్ష్మయ కవీంద్రు కవనమ్ము రమ్యమవని!




గడ్డం లక్ష్మయ్య గారి "ఉషోదయ సుభాషిత శతకము" చదివినప్పుడు మొదటగా కనిపించేది --- ఒక కవి తన చుట్టూ ఉన్న సమాజాన్ని గమనిస్తూ, తాను నమ్మిన విలువలను పద్యరూపంలో పాఠకుడితో పంచుకోవాలనే తపన.

ఈ శతకానికి "బుధజన సమూహమునకు శుభోదయంబు" అనే మకుటాన్ని ఎంచుకోవడం ఒక ప్రత్యేకమైన ఆలోచన. రచయిత స్వయంగా చెప్పిన ప్రకారం, ఒక సందర్భంలో జయశంకర్ సారస్వత సమితి వాట్సాప్ సమూహంలో ఈ మకుటంతో ఒక తేటగీతి పద్యం పంపడం మొదలై, ఆ తర్వాత 108 రోజుల పాటు ఒక యజ్ఞంలా ప్రతిరోజూ ఒక పద్యాన్ని, దానికి అనుగుణమైన చిత్రంతో పంపే నిరంతర సాహిత్య ప్రయాణంగా ఈ శతకం రూపుదిద్దుకుంది. అందువల్ల ఈ పుస్తకాన్ని కేవలం ఒక శతకంగా కాకుండా, ప్రతిరోజూ ఉదయాన్నే ఒక మంచి ఆలోచనను సమాజం ముందుంచే వినూత్న ప్రయోగంగా చూడవచ్చు.

**మకుటమే ఈ శతకానికి ప్రత్యేక ఆకర్షణ**

"బుధజన సమూహం" అంటే కేవలం పండితులు మాత్రమే కాదని రచయిత విస్తృతంగా భావించారు. పండితులు, గురువులు, విజ్ఞానులు, జిజ్ఞాసువులు, సాహితీవేత్తలు, సంగీతజ్ఞులు మాత్రమే కాకుండా అమ్మ, నాన్న, స్నేహితులు, శ్రేయోభిలాషులు, సర్వహితులు కూడా ఆ పరిధిలోకి వస్తారని శతక సమాప్తిలో స్పష్టం చేశారు:
"అమ్మ కరుణార్ద్రమూర్తి సహాయకారి
తండ్రిబాధ్యతల్ నెఱపు సంధానకర్త!
గురువు జ్ఞానవిధాత, సద్దోష్టినిచ్చు
సఖులు, శ్రేయోభిలాషులు, సర్వహితులు
బుధజనసమూహమునకు శుభోదయంబు!"
(108వ పద్యం)
ఇది శతకానికి ఒక ఉదాత్తమైన మానవీయ విస్తృతిని ఇచ్చింది.

**విషయ వైవిధ్యం -- రసనిష్యందిత భావాలు**

మొదటి పద్యాల్లోనే విఘ్నేశ్వరుడు, సరస్వతీ దేవి, గురువందనం, నీతి, ధర్మం, విజ్ఞానం వంటి అంశాలతో ప్రారంభమై, తర్వాత విద్య, గంధం, సాహిత్యం, సంగీతం, లలిత కళలు, దానం, సామాజిక బాధ్యత, పాలన, ప్రకృతి సౌందర్యం వంటి సమస్త జీవన పార్శ్వాల వైపు కవిత్వం విస్తరిస్తుంది.

సమాజంలో శ్రమదానానికి ఉన్న విశిష్టతను వివరిస్తూ ---
"వృత్తులన్ని పవిత్రమే! వృద్ధికొరకు!
మనుజులందరమొక్కటన్ మర్మమెఱిఁగి
యుండ లోకకళ్యాణమౌ!... " (56వ పద్యం)

అని ప్రబోధిస్తూ ఏ వృత్తీ తక్కువది కాదని, సమానత్వ భావనను చాటారు. అలాగే కుల, మత, వర్గ, భాషా భేదాల కుత్సితత్వాన్ని నిరసిస్తూ ---
"కుటిల జాత్యహంకారము కులవివక్ష
సంకుచిత ధోరణులు దేశ సఖ్యతగున?
మానవత్వమే జనుల సన్మార్గమైన లోకమే
వెల్గు!... " (100వ పద్యం)

అంటూ రాజ్యాంగబద్ధమైన లౌకిక, ప్రజాస్వామిక సమైక్యతా దృక్పథాన్ని బలంగా వినిపించారు.

సుభాషితం మాత్రమే కాదు... సామాజిక హెచ్చరిక కూడా..
ఈ శతకంలోని పద్యాలు కేవలం మంచి మాటలు చెప్పడం దగ్గరే ఆగిపోవు; సమాజంలోని లోపాలను సూటిగా ప్రశ్నిస్తాయి. పరిపాలకులు బాధ్యతాయుతంగా ఉండాలని హెచ్చరిస్తూ కవి సంధించిన ప్రశ్న అక్షరాయుధంలా ఉంటుంది:
"ప్రభుత సంస్కరణలతోను పాటుపడక
కాలమును వెళ్ళదీసి ప్రగల్భములను
పలికి, ప్రజల వంచించునా పాలనెట్లు?
నిత్య చైతన్య ధీర నినాదమిచ్చు
బుధజన సమూహమునకు శుభోదయంబు"
(18వ పద్యం)

**అలాగే ఆధునిక జీవనపు యాంత్రికతలో సమసిపోతున్న ఆర్ద్రతను నిలదీస్తూ:**

"ఆధునిక జీవనములోన ఆర్ద్రతెంత?
మానవీయవిలువల ప్రమాణమెంత?
నిర్ధనులకివ్వలేనట్టి నిహితమైన సంపదేల?..."
(80వ పద్యం)
అని పాఠకుడి గుండెలను ఆలోచనలతో తడమడం కవి సామాజిక స్పృహకు నిదర్శనం. "రమ్యమౌవాక్కు నీకు శ్రీరామరక్ష", "వాక్కు కత్తికన్నను వాడి" అంటూ సంభాషణా సౌందర్యాన్ని, నైతిక విలువల ప్రాధాన్యతను కూడా హెచ్చరికగా గుర్తుచేశారు.

**సరళత --- ఈ శతకానికి బలం**

తేటగీతి ఛందస్సులో చిన్న చిన్న పదాలతో అనల్పమైన భావాన్ని ఒలికించి, సామాన్య పాఠకుడు కూడా సులభంగా ఆస్వాదించేలా చేయడం ఈ కృతిలోని విశేష శిల్పం. ప్రతి పద్యానికి ఒక అర్థవంతమైన చిత్రాన్ని జతపరచడం, కింద సరళ గ్రాంథికంలో తాత్పర్యాన్ని అందించడం వల్ల ఇది అటు పండితులనే కాక, ఇటు నేటి బాలలను, విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

దేశానికి రక్షణ కవచాలైన సైనికులకు, అన్నం పెట్టే రైతులకు, విద్యాదాతలైన గురువులకు, ప్రాణదాతలైన వైద్యులకు ఈ పుస్తకాన్ని అంకితం ఇవ్వడం రచయిత ఉన్నత సంస్కారానికి ప్రతీక.

**నా వ్యక్తిగత స్పందన:**

ఈ శతకం చదివిన తర్వాత నాకు కలిగిన ప్రధాన భావన --- కవి సమాజాన్ని మార్చాలని శాసించడం కంటే, ముందుగా మనిషి తనను తాను పరిశీలించుకోవాలని కోరుతున్నాడు.

- "నేను సమాజంతో ఎలా మాట్లాడుతున్నాను?"
- "నా జీవన బాధ్యత ఏమిటి?"
- "నా వల్ల తోటి నిర్ధనుడికి ఏమైనా ఉపయోగం ఉందా?"
- "కులం, మతం, ప్రాంతాల సంకెళ్లు దాటి మానవత్వంతో ఆలోచిస్తున్నానా?"

- "చదువు నాకు కేవలం లౌకిక సంపదనే ఇచ్చిందా... లేక వివేకపు సంస్కారాన్ని కూడా నేర్పిందా?"

ఇలాంటి మౌలిక ప్రశ్నలను పాఠకుడి అంతరంగంలో నాటడమే ఈ శతకం సాధించిన పరమార్థం. రచయిత తన పుస్తకాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు చదివి నైతిక పురోగతి సాధించాలని ఆశించారు. భవిష్యత్తులో సహృదయులు అందించే సలహాల ఆధారంగా తదుపరి ముద్రణలో మార్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన వినమ్రంగా ప్రకటించడం వారి అభ్యాస శీలతకు నిదర్శనం.

ఉషోదయం అంటే కేవలం చీకటి తొలగి సూర్యుడు రావడం మాత్రమే కాదు... మనలోని అజ్ఞానపు నిద్ర వీడి విలువల ఆలోచనలు మేల్కొనడం. ఆ అర్థంలో "ఉషోదయ సుభాషిత శతకము" ప్రాతఃకాలపు శుభాకాంక్షల సంకలనం మాత్రమే కాదు; నిత్య జీవితానికి నైతిక దిక్సూచిగా నిలిచే అమూల్యమైన సుభాషితాల పెన్నిధి.

ఆత్మీయ మిత్రులు శ్రీ గడ్డం లక్ష్మయ్య గారి కలం నుంచి ఇలాంటి లోకోపకారక సాహిత్య కావ్యాలు మరెన్నో వెలువడాలని మనసారా ఆకాంక్షిస్తూ, వారికి నా హృదయపూర్వక అభినందనలు.



-- గోగులపాటి కృష్ణమోహన్
సీనియర్ జర్నలిస్టు। కవి।
సామాజిక విశ్లేషకుడు
హైదరాబాద్ ,9700007653

# అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేయాలి



**చెన్నారావుపేట,(జోర్దార్ ప్రతినిధి)** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవోకు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు.
ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర మాట్లాడుతూ..
వారానికి కనీసం ఒకరోజు అధి కారులు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, పిల్లలకు అం దుతున్న సేవలను పరిశీలించాలని కోరారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, వైద్యాధికా రులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆధార్ నమోదుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలి




**జోగులాంబ గద్వాల్ జోర్దార్ ప్రతినిధి:**జిల్లాలోని విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలందరికీ ఆధార్ కార్డులు జారీ చేసేందుకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలకు తావులేకుండా నిబంధనల ప్రకారమే ఆధార్ నమోదు, వివరాల నవీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జనన ధ్రువీకరణ పత్రం ఆధారంగానే పుట్టిన తేదీని నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆధార్ నమోదు పరికరాల కొరతను అధిగమించి, అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.
సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంధ్య కిరణ్మయి తదితర అధికారులు పాల్గొన్నారు.

# టీచర్ లేని పాఠశాలకు సర్పంచునే ఉపాధ్యాయురాలు



**ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**భీంపూర్ మండలం ఖైరిగూడ గిరిజన పాఠశాలలో రెండు నెలలుగా ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న వలంటీర్ రాజేశ్వర్ జీతం అందక గత జూలై నుంచి విధులకు రావడం లేదు. దీంతో విద్యార్థులు పాఠశాలకు వచ్చి కొద్దిసేపటికే ఇళ్లకు వెళ్లిపోతున్నారు. విద్యార్థుల చదువు ఆగిపోకూడదనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ మెస్రం కోమలి స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి నెల రోజులుగా నిత్యం పాఠశాలకు వెళ్లి గంట నుంచి రెండు గంటలపాటు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలకు వెంటనే ఉపాధ్యాయుడిని కేటాయించాలని ఐటీడీఏ అధికారులను కోరినా స్పందన లేదని సర్పంచ్ తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)** హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని,వార్డు కౌన్సిలర్లు, టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి,మండల అధ్యక్షుడు కిరణ్,కోఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బతుకు సాక్ష్యం




చెదిరిన గుండెల నుండి......
చైతన్య జ్వాలల దాకా.......

చెదిరిన గుండెలకు
స్వాంతన ఎవరు?
విసిగిన జీవితాలకు
విశ్రాంతి ఎక్కడ?

నెత్తురు కక్కుకుంటూ
నేలరాలే నరమేధానికి
అంతం లేదా?
కరుణ కోసం కళ్ళు వెతుకుతుంటే
కదలని హృదయాలకు
మనిషితనం ఎక్కడ?

హృదయ జ్వాలలు
చల్లార్చేది ఎవరు?
కన్నీటి చుక్కల వెనుక
కనిపించని కడగండ్లను
చదివేది ఎవరు?

వ్యసనానికి బానిసైతే
లోకం పరిహసిస్తుంది...
కానీ.....
ఆ వ్యసనం వెనుక
ఒంటరితనం ఉందా?
ఆకలి ఉందా?
అణచివేత ఉందా?
అని అడిగే మనసెక్కడ?

చిగురించిన ఆశలను
చితికిన బాటల్లో
చీకట్లు చుట్టుముడితే....
వలయాలై వచ్చిన బాధలు
విలయాలై మారాలి;
మౌనంగా మగ్గిన మనసులు
మంటలై కాదు...
మార్పులై జ్వలించాలి!

పొద్దు పొడుపు నుంచి
పొద్దు విడుపు దాకా
కాయ కష్టంతో కాలం గడిపే చేతులను
మొద్దుల్ని చేసి,
ముద్దకు దూరం చేసే వ్యవస్థా...
ఇది ఘోరం!
ఇది దారుణం!
దీనినే ఆచారం అంటారా?
అయితే...
అది ఆచారం కాదు,
అపచారం!

వడ్డించిన విస్తరిలా
వెలుగులతో నిండిన బతుకులు కొన్నైతే,
ఎంగిలి మెతుకుల కోసం
ఎదురు చూసే బతుకులు మరికొన్ని...

ఒకరికి అవకాశాల ఆకాశం....
మరొకరికి అవసరాల అగాధం!

సరిహద్దులు దొరకని కష్టాలు,
సమాధానాలు లేని సందేహాలు,
చీకటితో నిండిన జీవితాలు
అయినా...

ఇతరుల జీవితాల్లో
మిణుగురు పురుగుల వెలుగును చూసి
సంతోషించే మనసులూ ఉన్నాయి;
ఆ వెలుగును ఆర్పాలని
అసూయతో కాపుకాసే మనుషులూ ఉన్నారు.

కానీ కాలం....
ఎవరినీ శాశ్వతంగా
ఒకే సింహాసనంపై కూర్చోబెట్టదు;
ఎవరినీ శాశ్వతంగా
ఒకే చీకటిలో ఉంచదు.

నిజం నడక నెమ్మదైనా
దాని అడుగులు ఆగవు!

నిర్భయంగా నిలబడిన నిజం
నిస్తేజమైన ముఖాలపై
నిజమైన రంగును పూస్తుంది;
నాటకీయ సత్యాల
ఆర్భాటపు తెరలను
కాలమే చింపేస్తుంది.

“రాజు తలుచుకుంటే
దెబ్బలకు కొదువా?”
అనే అధికార అహంకారం
ఎంత ఎత్తుకు ఎగిరినా---
కాలం ముందు
అది ఒక క్షణిక నీడ మాత్రమే!

అధికారంతో అణిచినవాడు
ఒకరోజు అధికారానికే
అణగాల్సి వస్తుంది.

ఇతరుల కన్నీళ్లపై
రాక్షసానందం పొందిన కళ్ళు
ఒకరోజు
తమ కన్నీళ్లలోనే
తమ ప్రతిబింబాన్ని వెతుకుతాయి.

గర్వంతో మూసుకున్న కళ్ళకు
గర్వభంగం వచ్చినా
తెరుచుకోని లోకం ఇది...

కానీ....
చరిత్ర కళ్ళు తెరిచే ఉంటుంది!
కాలం అన్నీ గుర్తుపెట్టుకుంటుంది!

ఆకలిని చూసి
అన్నం పంచుదాం;
అన్యాయాన్ని చూసి
ప్రశ్నిద్దాం;
అణచివేతను చూసి
అండగా నిలుద్దాం;
వ్యసనంలో కూరుకుపోయినవాడిని
వేలెత్తి చూపకుండా
వెలుగువైపు నడిపిద్దాం.

చెదిరిన గుండెలకు
చేయూత అవుదాం;
విసిగిన జీవితాలకు
విశ్వాసం అవుదాం;
కన్నీటి బిందువులకు
కదిలే హృదయం అవుదాం.

ఎందుకంటే...

సమాజం అంటే
సమూహంగా నిలబడిన మనుషులు కాదు;
ఒకరి బాధకు
మరొకరి హృదయం స్పందించడమే!

బతుకు పోరులో
పడిపోయినవాడిని తొక్కడం కాదు
చేయి అందించి లేపడమే మానవత్వం.
వెలుగులో నడిచేవాడిని
చూసి అసూయపడటం కాదు
ఆ వెలుగులో
మరొక దీపం వెలిగించడమే నాగరికత.

అధికారం శాశ్వతం కాదు...
అహంకారం అమరం కాదు...
ధనం వెంట రాదు...
పదవి వెంట నడవదు...

మనిషి వెళ్లిపోయిన తర్వాత
అతని వెంట నడిచేది ఒక్కటే

అతను పంచిన మానవత్వం!
అతను చేసిన మంచితనం!
అతను మిగిల్చిన ముద్ర!

మౌనంగా ఉండకు....
నీ మౌనం ఒక అన్యాయానికి
ఆయుధం కావచ్చు!

భయపడకు...
నీ ధైర్యం ఒక బతుకుకు
దారిచూపవచ్చు!

నిరాశ చెందకు....
నీ చిన్న ఆశ
మరో జీవితానికి
ఉదయకిరణం కావచ్చు!

చీకటి ఎంత పెద్దదైనా
ఒక చిన్న దీపాన్ని ఓడించలేదు.

అన్యాయం ఎంత బలమైనా
ఒక నిజమైన స్వరాన్ని శాశ్వతంగా
అణచలేకపోయింది.

బతుకు ఎంత కఠినమైనా
మనిషి సంకల్పం ముందు
అది చివరికి తలవంచక తప్పదు!

ఇది నా బతుకు కాదు...
మన బతుకుల సాక్ష్యం.

ఇది నా కన్నీరు కాదు...
మన సమాజపు కన్నీటి చరిత్ర.

ఇది నా గొంతు కాదు...
గొంతు నొక్కబడిన కోట్ల మంది
మనుషుల నిశ్శబ్ద స్వరం.

ఆ నిశ్శబ్దం
ఒకరోజు ప్రశ్నగా మారుతుంది...
ప్రశ్న ఉద్యమంగా మారుతుంది...
ఉద్యమం మార్పుగా మారుతుంది...
ఆ మార్పే...
కొత్త సమాజానికి ఉదయంగా మారుతుంది!

“మనిషిని మనిషిగా చూసే రోజు వచ్చినప్పుడే

బతుకు నిజంగా బతుకవుతుంది.



దేశిని శ్రీధర్ గౌడ్
హనుమకొండ , 9849818284

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**చింతూరు,(జోర్దార్ బ్యూరో):** వీఆర్‌పురం మండలం సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు మంగళవారం ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ప్రధానోపాధ్యాయులు పి.వి. మురళి మనోహర్ రావు వ్యవహరించారు.

ఎన్నికల్లో చైర్మన్‌గా కారం రమాదేవి, వైస్ చైర్మన్‌గా బంధం రాజు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పాత్ర కీలకమని, తల్లిదండ్రులు--ఉపాధ్యాయులు



సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందుతుందని తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలి

- సింగరేణి కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు మంగళవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ, రిబ్బన్ కటింగ్‌తో పోటీలను ప్రారంభించారు.రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం-1, 2, రామగుండం-3-భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పొరే






ట్-కొత్తగూడెం రీజియన్ల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీఎంలు మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సింగరేణి క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకుని కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థకు పేరు తీసు కురావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ఎం. రామచంద్రరెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటూజీఎం ఎం. రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, గౌరవ కార్యదర్శి ఎన్. వంశీధర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు, కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల అధికారులు, కార్మిక సంఘాల నాయ కులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మొక్కను నాటిన పూర్వ విద్యార్థి

**హనుమకొండ జోర్దార్ విలేఖరి:** హనుమకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిని కూరాకుల భారతి తన పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో మొక్కను నాటారు. ఆమె కడారి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

1975 లో ఈ పాఠశాలలో ఎస్ఎస్సి చదివిన భారతి అనంతరం ఉన్నతమైన చదువుతో ఉన్నత ఉద్యోగం నిర్వహించి ఉద్యోగ విరమణ అనంతరం సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్మిక శాఖలో గ్రేడ్ వన్ అధికారిగా, ఎన్సీఎల్పీ ప్రాజెక్టు డైరెక్టర్ గా పనిచేసి రిటైర్ అయిన అనంతరం 68 ఏళ్ల వయసులో తనకు ఫౌండేషన్ విద్యను ప్రసాదించిన పాఠశాలలో పుట్టినరోజు జ్ఞాపకంగా మొక్కను నాటి కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈమె చదువుతోపాటు క్రీడల్లో సైతం రాణించి మంచి గుర్తింపు పొందారు.

భారతి ఉమ్మడి రాష్ట్రంలో షటిల్, స్విమ్మింగ్, టెన్నికాయిట్ లలో ఛాంపియన్, 18సార్లు జాతీయ స్థాయిలో, మూడుసార్లు అంతర్జాతీయ స్థాయిలో విజేత గా నిలిచారు.

తనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మర్చిపోకుండా పుట్టినరోజు ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీమతి ఉమా, ఉపాధ్యాయులు రాజ్ కుమార్ తోపాటు కడారి సేవా ఫౌండేషన్ సంస్థ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భారతి, ఉపాధ్యాక్షురాలు విజయ కుమారి, మాధవి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో పసికందుల మృతి ఘటనపై దళిత జేఏసీ ఆగ్రహం

- అధికారుల నిర్లక్ష్యమే ఘటనకు కారణమని ఆరోపణ
- బాధిత కుటుంబాలకు పరిహారం పెంచాలి.. రిమ్స్‌కు రూ.250 కోట్లు, ఉట్నూర్ ఆసుపత్రికి రూ.100 కోట్లు కేటాయించాలి

**ఆదిలాబాద్ జోర్దార్ ప్రతినిధి:** ఆదిలాబాద్ రిమ్స్‌లోని ఎస్ఎన్‌సీయూ (రాచీజఖ) పిల్లల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో ఐదుగురు పసికందులు మృతి చెందిన ఘటనపై దళిత జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం రిమ్స్‌ను సందర్శించిన దళిత జేఏసీ బృందం ఘటన జరిగిన ఎస్ఎన్‌సీయూ వార్డును పరిశీలించింది. అక్కడి పరిస్థితులను పరిశీలించడంతో పాటు ప్రస్తుతం పిల్లల వార్డులో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న చిన్నారుల తల్లులతో మాట్లాడి వైద్య సేవల తీరును తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది నుంచి కూడా ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా కాంబ్లె ప్రజ్ఞశీల్ మాటా



ల్డుతూ.. రిమ్స్‌లో అధికారుల నిర్లక్ష్యం, ఆసుపత్రి నిర్వహణలో లోపాలే ఘటనకు ప్రధాన కారణాలుగా తమ పరిశీలనలో వెల్లడయ్యాయని ఆరోపించారు. ఘటనపై తమ బృందం రూపొందించే నివేదికను జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ విచారణ కమిటీకి అందజేస్తామని తెలిపారు. ఘటనకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతరం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌తో దళిత జేఏసీ బృందం సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, భద్రతా చర్యలు, వైద్య సేవలపై పలు సూచనలు చేసింది. రిమ్స్‌లో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని కోరారు.ఉట్నూర్ ఆసుపత్రిపై కూడా ఆందోళనఏజెన్సీ ప్రాంతంలోని ఉట్నూర్ జిల్లా ఆసుపత్రి పరిస్థితి దారుణంగా ఉందని కాంబ్లె ప్రజ్ఞశీల్ ఆరోపించారు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు మందుల కొరత, నిర్వహణ లోపాలతో నిరుపేదలకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. ఉట్నూర్ జిల్లా ఆసుపత్రి నిర్వహణ, మరమ్మతులు, మౌలిక సదుపాయాల కోసం రూ.100 కోట్లు, ఆదిలాబాద్ రిమ్స్ అభివృద్ధికి రూ.250 కోట్లు ప్రభుత్వం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. అవసరమైన వైద్య సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమించాలని కోరారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని మరింత పెంచి, కుటుంబాలకు తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దళిత జేఏసీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత, జిల్లా కార్యదర్శి కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు వావల్కర్ ధనరాన్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెండ్ ఆర్డర్ అందుకున్న కామపిశాచి జూనియర్ లెక్చరర్ రాజ్ కుమార్

- ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ ను సస్పెండ్ చేసి పెన్షన్ రద్దు చేయాలి : విద్యార్థి సంఘాల డిమాండ్
- హనుమకొండ జూనియర్ కళాశాల కామపిశాచిపై పోలీసుల ఆగ్రహం

**వరంగల్ జోర్దార్ క్రైమ్ ప్రతినిధి, హనుమకొండ :** నర్మెట కళాశాలలో ఫోక్సో కేసులో అరెస్టై ఉద్యోగం నుంచి సస్పెండ్ అయిన కామపిశాచి, హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ రాజ్ కుమార్ కు సస్పెండ్ ఉత్తర్వులను కళాశాల అధికారులు మంగళవారం ఇంటికి వెళ్లి అందజేశారు.

ఇంటర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి చెప్పు దెబ్బలతో దేహశుద్ధి తిన్న లెక్చరర్ ను ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ ఎందుకు ఇంతకాలం కాపాడారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి.

మంగళవారం విద్యార్థి సంఘాలు జూనియర్ కళాశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లెక్చరర్ రాజ్ కుమార్ లను ఉరితీయాలంటూ, సర్వీస్ నుంచి రిమూవ్ చేయాలంటూ ఆందోళన చేశారు.

ఈ నెల 11న బాలిక ఫిర్యాదు చేసినప్పటికీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ 26వ తేదీ వరకు ప్రభుత్వాధికారులకు తెలియకుండా ఎందుకు దాచిపెట్టారని విద్యార్థి సంఘాలు ప్రశ్నించాయి.

గతంలో ఫోక్సో కేసులో జైలు శిక్ష పడిన వ్యక్తికి హనుమకొండ సిటీలో ఉద్యోగం ఇచ్చిన ఇంటర్ బోర్డు అధికారులను, ఉద్యోగ సంఘ నాయకులను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్ల 1400 మంది విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని, ఇంకా ఈ కామపిశాచి కేసు ఎన్ని మలుపులు తిరుగుతుందోనని విద్యార్థులు ఎదురు చూస్తున్నారు.

బుధవారం,
సెప్టెంబర్ 30 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# ఓదెల మండలంలో నిలిచిన భూముల క్రయవిక్రయాలు

- ఆందోళనలో రైతాంగం, ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి!

**(పెద్దపల్లి/ఓదెల జోర్దార్ నిఘా బృందం)** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పరిధిలో రైతుల సొంత పట్టా భూముల క్రయవిక్రయాలపై అనధికారిక నిషేధం కొనసాగుతుండటంతో స్థానిక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. తహసీల్దార్ అనుసరిస్తున్న మొండి వైఖరి, సొంత పట్టా భూములపై జులుం ప్రదర్శిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు కొందరు రెవెన్యూ అధికారులు అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులొత్తుతూ వారి కనుసన్నల్లోనే వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**కార్యాలయంలోనే పంచాయతీలు:**
చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయాల్సిన అధికారులు, తహసీల్దార్ కార్యాలయాన్నే పంచాయతీల వేదికగా మార్చారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఎలాంటి వివాదాలు లేకుండా స్పష్టంగా ఉన్న భూములకు కూడా లేనిపోని కొర్రీలు పెడుతూ, అధికార పార్టీ నేతల ప్రయోజనాల కోసం కార్యాలయంలోనే ప్రైవేట్ పంచాయతీలు నడుపుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల సామాన్య రైతులు తమ అత్యవసరాల కోసం భూములు అమ్ముకోలేక, కొనుగోలుదారులు ముందుకు రాక తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

**స్తంభించిన రిజిస్ట్రేషన్లు -- ప్రభుత్వ ఆదాయానికి గండి:**
ఈ వివాదాల కారణంగా మండలంలో భూముల క్రయవిక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడుతోంది. అధికార పక్ష నేతల ఒత్తిళ్లకు తలొగ్గి సామాన్యులను ఇబ్బంది పెడుతున్న రెవెన్యూ అధికారుల తీరుపై ఉన్నతాధికారులు (ఆర్డీఓ మరియు జిల్లా కలెక్టర్) తక్షణమే స్పందించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఓదెల మండలంలో భూముల సమస్యలను త్వరగా పరిష్కరించి, క్రయవిక్రయాలు సజావుగా సాగేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కరీంనగర్ జిల్లాలో బరితెగిస్తున్న సన్న బియ్యం రీసైక్లింగ్ మాఫియా!

- రేషన్ బియ్యానికి బ్రాండెడ్ రంగులద్దుతూ ప్రజలను దోచుకుంటున్న వైనం

**(కరీంనగర్ జోర్దార్ ప్రతినిధి)** పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు యధేచ్ఛగా రీసైక్లింగ్ చేస్తూ కోట్ల రూపాయలు గడిస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పథకం మరియు పీడీఎస్ బియ్యం పంపిణీని ఆసరాగా చేసుకుని, కొందరు రైస్ మిల్లుల యజమానులు సాగిస్తున్న ఈ దందా రోజురోజుకూ శ్రుతిమించుతోంది. తాజాగా కరీంనగర్ నగరంలో టాస్క్ ఫోర్స్ అధికారులు జరిపిన మెరుపు దాడితో ఈ అక్రమ మాఫియా గుట్టు మరోసారి రట్టయింది.
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక రైస్ మిల్లులో భారీ ఎత్తున రీసైక్లింగ్ దందా సాగుతున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులకు పక్కా సమాచారం అందింది. దీంతో అధికారులు ఆ మిల్లుపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని, సన్న బియ్యాన్ని కలిపి రీసైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. అంతటితో ఆగకుండా, ఆ అక్రమ బియ్యాన్ని 'జై శ్రీరామ్' పేరుతో ఉన్న బ్రాండెడ్ సంచుల్లో నింపి బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అధికారులు తేల్చారు.

**కేవలం కరీంనగర్‌కే పరిమితం కాని మాఫియా**

- ఈ రీసైక్లింగ్ నెట్‌వర్క్ కేవలం కరీంనగర్ జిల్లా కేంద్రానికే పరిమితం కాలేదు. జిల్లాలోని పలు ప్రధాన మండలాలకు ఈ దందా పాకింది:
- శంకరపట్నం మండలం
- హుజురాబాద్ ప్రాంతం
- జమ్మికుంట మండలం

ఈ ప్రాంతాల్లోని కొన్ని రైస్ మిల్లులు కేంద్రంగా ఈ అక్రమ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, అధికారులు కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

**నామమాత్రపు చర్యలే అక్రమాలకు ఊతం!**
గతంలోనూ సివిల్ సప్లై కార్పొరేషన్ టాస్క్ ఫోర్స్ మరియు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పలుమార్లు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి మారడం లేదు.
అధికారుల దాడుల తర్వాత కొన్ని రోజులు మిల్లులు మూతపడటం, ఆ తర్వాత మళ్లీ నామమాత్రపు జరిమానాలు లేదా లంచాల ప్రభావంతో యథావిధిగా దందాను కొనసాగించడం పరిపాటిగా మారింది.
కఠినమైన చట్టపరమైన చర్యలు లేకపోవడం, లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేయకపోవడం వల్లే ఈ మాఫియా మరింత రెచ్చిపోతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**తక్షణమే స్పందించాల్సిన అవసరం**
ప్రస్తుతం , కరీంనగర్ ప్రాంతాల్లో టాస్క్ ఫోర్స్ అధికారులు చేపడుతున్న ప్రతి మిల్లు తనిఖీలోనూ ఈ రీసైక్లింగ్ బండారం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ప్రజలకు చేరాల్సిన సన్న బియ్యం, కొద్దిమంది అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుండటంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
జిల్లా యంత్రాంగం మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు కేవలం అడపాదడపా దాడులతో సరిపెట్టకుండా, ఈ మాఫియా వెనుక ఉన్న అసలు సూత్రధారులు మరియు రాజకీయ అండదండలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతీ రైస్ మిల్లుపై నిరంతరం నిఘా ఉంచి, రీసైక్లింగ్ పాల్పడే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది.

# ఘనంగా గ్యార్మి షరీఫ్ ఉత్సవాలు



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)** హుజురాబాద్ పట్టణంలో గ్యార్మి షరీఫ్ ఉత్సవాలను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన బండిపై చాదర్లను ఊరేగింపుగా తీసుకువచ్చి, పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్లను సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని-మనోజ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.
కార్యక్రమంలో జామే మస్జిద్ ఈద్గా అండ్ ఖబరస్తాన్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజా హిద్ హుస్సేన్, కార్యదర్శి మహమ్మద్ అశ్వక్ ఆశుతో పాటు కౌన్సిలర్లు మహమ్మద్ ఖాలీక్ హుస్సేన్, మొగిలి, సమ్మయ్య శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, పుణ్య-బాబు, కోఆప్షన్ సభ్యుడు అలీం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సన్నబియ్యం పథకానికి తూట్లు

## రూ. 300 కోట్ల కుంభకోణానికి తెర!

- సివిల్ సప్లయిస్ అధికారులు, రైస్ మిల్లర్ల కుమ్మక్కుతో ఎఫ్‌సీఐకి దొడ్డు రకం
- బహిరంగ మార్కెట్లో సన్న ధాన్యం విక్రయించి కోట్లు గడిస్తున్న అక్రమార్కులు
- కరీంనగర్ పెద్దపల్లి జిల్లాలో పనిచేసిన ఉన్నతాధికారి పాత్రపై విస్తృతత ఆరోపణలు

**హైదరాబాద్ / జోర్దార్ ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే ఉద్దేశంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'సన్నబియ్యం పథకం' కొందరి స్వార్థపరులైన అధికారులు, రైస్ మిల్లర్ల పుణ్యమా అని అటకెక్కే పరిస్థితి వచ్చిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రైతుల వద్ద క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన విలువైన సన్న ధాన్యాన్ని కొందరు మిల్లర్లు, సివిల్ సప్లయిస్ అధికారులు కుమ్మక్కై పక్కదారి పట్టిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. దీని వల్ల ప్రభుత్వానికి సుమారు రూ. 300 కోట్ల వరకు ప్రజాధనం నష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తోంది.

**ఎలా జరుగుతోంది ఈ గోల్‌మాల్?**
ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన విలువైన సన్న ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం రైస్ మిల్లర్లకు కేటాయిస్తోంది. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు అవినీతి అధికారులు, మిల్లర్లు కుట్ర పన్ని ఈ సన్న ధాన్యాన్ని ఎఫ్‌సీఐకి 'కామన్ గ్రేడ్' (దొడ్డు రకం) కింద కన్వర్ట్ చేసి చూపుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి.
రికార్డులలో కామన్ గ్రేడ్‌గా తప్పుగా నమోదు చేస్తూ, అసలైన నాణ్యమైన సన్నబియ్యాన్ని ఎఫ్‌సీఐకి ఇవ్వకుండా బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఎఫ్‌సీఐకి ఇవ్వడానికి ఇతర రాష్ట్రాల నుంచి నాణ్యత లేని చౌక రకం దొడ్డు బియ్యాన్ని తక్కు వ ధరకు కొనుగోలు చేసి సర్దుబాటు చేస్తున్నారనే ఆరోపణలు బలపడుతున్నాయి.

**ఉన్నతాధికారి పాత్రపై తీవ్ర ఆరోపణలు**
ఈ భారీ కుంభకోణంలో రాష్ట్రస్థాయిలో పౌరసరఫరాల కార్పొరేషన్‌లో డైరెక్టర్ హోదాలో పని చేస్తున్న ఒక కీలక అధికారి పాత్ర ఉన్నట్లు రైస్ మిల్లర్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఉమ్మడి కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలలో , రెవెన్యూ శాఖలో వివిధ హోదాలలో పనిచేసిన ఈ అధికారికి పౌరసరఫరాల శాఖకు సంబంధించిన లోటుపాట్లు, లాజిక్‌లపై పూర్తి అవగాహన ఉందని తెలుస్తోంది.
కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక బడా మిల్లర్ తన వ్యాపార పనులు చక్కబెట్టేందుకు, మంత్రి వర్గంలోనూ లాబీయింగ్ చేసి మరీ ఈ అధికారికి కీలకమైన పోస్టింగ్ ఇప్పించారనే గుసగుసలు రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.
ఈ అదికారుల అండదండలతోనే మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు తీవ్రతరం అయ్యాయి.

**భవిష్యత్తులో సన్నబియ్యం కొరత ప్రమాదం**
ప్రస్తుత మార్కెట్లో సన్నబియ్యానికి తీవ్రమైన డిమాండ్ ఉంది. రాబోయే రోజుల్లో 'ఎల్ నో' ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు సరిగా పండే అవకాశం లేదని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.
ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మిల్లర్ల స్వార్థం, అధికారుల అక్రమాల వల్ల రేషన్ కార్డుదారులకు అందవలసిన సన్నబియ్యానికి భవిష్యత్తులో తీవ్ర కొరత ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది.

**ప్రభుత్వానికి కీలక డిమాండ్లు:**
బోనస్ చెల్లించి సేకరించిన సన్న ధాన్యాన్ని అక్రమంగా మిల్లర్లకు కేటాయించడం మాని, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలి లేదా రాష్ట్ర ప్రజల/కార్డుదారుల అవసరాల నిమిత్తం పూర్తిగా వినియోగించాలి.
రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఈ అక్రమాలకు పాల్పడుతున్న సివిల్ సర్ప్లైస్ అధికారులు, డి.ఎస్.ఓలు మరియు రైస్ మిల్లర్లపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి.
ఈ రూ. 300 కోట్ల కుంభకోణానికి బాధ్యులైన సిబ్బంది మరియు ఉన్నతాధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

# సహోద్యోగులపై సీఐఎస్ఎఫ్ జవాన్ కాల్పులు

## నలుగురు దుర్మరణం..!



జమ్మూకశ్మీర్ లో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన ఒక జవాన్ తన సహోద్యోగులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఒక ఉన్నతాధికారి కూడా ఉన్నారు. కతువా జిల్లా లోని సేవా-2 జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద ఈ దారుణం జరిగింది.
వివరాల్లోకి వెళ్తే.. కతువా జిల్లాలోని బసోహ్లి ప్రాంతంలో ఉన్న సేవా-2 హైడల్ పవర్ ప్రాజెక్టుకు సీఐఎస్ఎఫ్ సిబ్బంది భద్రత కల్పిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో డ్యూటీ మార్పు జరుగుతుండగా హెడ్ కానిస్టేబుల్ అవధేశ్ సింగ్ అనే జవాన్‌కు, ఇతర సిబ్బందికి మధ్య వాగ్వాదం జరిగింది.
ఈ వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో ఆగ్రహంతో ఊగిపోయిన అవధేశ్ సింగ్.. తన వద్ద ఉన్న తుపాకీతో సహోద్యోగులపై కాల్పులు జరిపాడు.
ఈ కాల్పుల్లో అసిస్టెంట్ కమాండెంట్ అంకిత్ కుమార్ పాండే, సబ్-ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ సింగ్, కానిస్టేబుళ్లు రఫిక్ అహ్మద్, సందీప్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే వారు మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.
సంఘటన జరిగిన వెంటనే అప్రమత్తమైన ఇతర సిబ్బంది, నిందితుడు అవధేశ్ సింగ్‌ను అదుపులోకి తీసుకుని, కతువా పోలీసులకు అప్పగించారు.
కతువా ఎస్ఎస్పీ మోహితా శర్మ ఈ ఘటనను ధృవీకరించారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయం ఈ ఘటనపై తీవ్రంగా స్పందించింది.
వాస్తవాలను నిగ్గుతేల్చేందుకు ఉన్నతస్థాయి విచారణకు (కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ) ఆదేశించింది. సీఐఎస్ఎఫ్ డీజీ స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. కేవలం చిన్న వాగ్వాదమే ఈ దారుణానికి కారణమా లేక మరేదైనా నేపథ్యం ఉందా..? అనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు

# కరీనగర్ డీసీడీసీ బ్యాంకులో కలకలం

## రిటైర్డ్ సీఈఓ అక్రమ కొనసాగింపుపై భగ్గుమంటున్న రైతులు, నేతలు!

- నిబంధనలకు విరుద్ధంగా ఏళ్ల తరబడి అదే పదవిలో కొనసాగింపు
- మాజీ అధ్యక్షుడు రవీందర్ రావు అండదండలతోనే చక్రం తిప్పుతున్న వైనం
- కోట్ల రూపాయల కుంభకోణాలపై విచారణ జరిపి, తక్షణమే తొలగించాలని డిమాండ్

**(కరీనగర్: జోర్దార్ ప్రతినిధి)** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లో పరిపాలనా వైఫల్యాలు, నిబంధనల ఉల్లంఘనలు తారాస్థాయికి చేరాయి. రిటైర్మెంట్ వయసు ముగిసినప్పటికీ, ఎలాంటి నిబంధనలకు లొంగకుండా ఒకే వ్యక్తి దశాబ్దాలుగా సీఈఓ పదవిని అంటిపెట్టుకుని ఉండడం సహకార రంగంలో తీవ్ర చర్చనీయాంశమైంది. మాజీ అధ్యక్షుడు కే రవీందర్ రావు అండదండలతోనే ఈ తంతు నడుస్తోందని, కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగమయ్యాయని రైతులు, మాజీ చైర్మన్లు, వివిధ పార్టీల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పదవీ విరమణ తర్వాత కూడా.. చెక్కుచెదరని పట్టు**
కరీనగర్ డీసీడీసీ బ్యాంకులో సీఈఓగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణరావు వాస్తవానికి ఎప్పుడో ఉద్యోగ విరమణ (రిటైర్డ్) పొందిన అయితే, నిబంధనలకు విరుద్ధంగా తన పదవీ కాలాన్ని ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) తెచ్చుకుంటూ వస్తున్నారు. సహకార సంఘాల నిబంధనల ప్రకారం అర్హులైన ఇతరులకు ఎవరికీ అవకాశం కల్పించకుండా, గత కొన్ని సంవత్సరాలుగా కేవలం ఒక్కరికే ఆ సీటు పరిమితమయ్యేలా చక్రం తిప్పుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ పదవిలో కొనసాగడం పట్ల సహకార వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

**రవీందర్ రావుకు 'బినామీ'గా వ్యవహరిస్తూ..**
బ్యాంకు మాజీ అధ్యక్షుడు రవీందర్ రావుకి ఈ సీఈఓ అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. బ్యాంకు అధ్యక్షుడిగా రవీందర్ రావు పదవీకాలం ముగిసిన తర్వాత, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఐఏఎస్ కలెక్టర్ ఆ బాధ్యతలో ఉంటుంది. అయితే, ఆ నిబంధనలను పక్కనబెట్టి రవీందర్ రావు అక్రమంగా ఛార్జ్ కొనసాగించే విషయంలోనూ, బాధ్యతల బదలాయింపులోనూ సత్యనారాయణరావు తెర వెనుక కీలక పాత్ర పోషించారనే ఆరోపణలున్నాయి. రవీందర్ రావుకి బినామీ తరహాలో వ్యవహరిస్తూ బ్యాంకులో సర్వస్వం తానై నడిపిస్తున్నారని విమర్శలున్నాయి.

**అభివృద్ధి పనుల పేరిట కోట్ల కుంభకోణం?**
బ్యాంకులో వివిధ అభివృద్ధి పనులు, ఇతర ఆర్థిక లావాదేవీల పేరిట డీసీడీసీ బ్యాంకులో కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారనే తీవ్ర ఆరోపణలు ఈ రిటైర్డ్ సీఈఓపై ఉన్నాయి. బ్యాంకు నిధులను ఇష్టారాజ్యంగా మళ్లించారని, సహకార రంగాన్ని భ్రష్టు పట్టించారని రైతులు మండిపడుతున్నారు.

**తక్షణమే తొలగించాలని డిమాండ్**
పదవీ విరమణ పొందిన వ్యక్తిని సీఈఓగా కొనసాగించడం చట్టవిరుద్ధమని, వెంటనే ఆయన్ను ఆ పదవి నుంచి తొలగించాలని రైతులు, బ్యాంకు మాజీ చైర్మన్లు డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన సమర్థులకు ఆ బాధ్యతలు అప్పగించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సహకార శాఖాధికారులు స్పందించి, డీసీడీసీ బ్యాంకులో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# లాంగ్ లీవ్ పెట్టు..

# హనుమకొండ ప్రిన్సిపాల్ పోస్ట్ కొట్టు

- హనుమకొండ ప్రిన్సిపాల్ పోస్ట్ కోసం అడ్డదారుల్లో లక్షలు సమర్పిస్తున్నారనే ఆరోపణలు
- ఇంటర్ పరీక్ష కేంద్రంలో ఏటా రూ.10 లక్షల ఆదాయం కోసమే పైరవీల జోరు?

**హైదరాబాద్, వరంగల్ జోర్దార్ ప్రతినిధి :** హనుమకొండ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పోస్ట్ దక్కితే ఏటా రూ.15 నుంచి 20 లక్షల వరకు సంపాదించవచ్చనే ప్రచారం సాగుతుండటంతో ఆ పోస్ట్ కోసం అభ్యర్థులు పోటీ పడుతున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.
విదేశీ యాత్ర, లాంగ్ లీవ్ పేరిట సెలవులు పెట్టి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కార్యాలయంలో పైరవీలు చేసి హనుమకొండ ప్రిన్సిపాల్ గా రావడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ పోస్ట్ కోసం రూ.20 లక్షల వరకు రేటు పలుకుతోందనే ప్రచారం జరుగుతోందని, అక్టోబర్ నెలలో ఈ పోస్టింగ్ కోసం పైరవీలు జోరుగా సాగుతున్నాయని విద్యార్థి సంఘాల నేతలు పేర్కొన్నారు.

గతంలో ధర్మేందర్ అనే ప్రిన్సిపాల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ఈ పోస్టుకు వచ్చారని, అలాగే ప్రస్తుత ప్రిన్సిపాల్ రెబ్బ శ్రీనివాస్ తొర్రూరు నుంచి నిబంధనలకు విరుద్ధంగా విదేశీ యాత్రల పేరిట హంగామా సృష్టించి ఈ పోస్ట్ దక్కించుకున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల నుంచి వివరణ రావాల్సి ఉంది.
అడ్డదారిన వచ్చిన ప్రిన్సిపాళ్లు కళాశాల అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా, విద్యార్థులకు మేలు చేయకుండా కళాశాల ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కౌన్సెలింగ్ ద్వారా అర్హులైన వారినే హనుమకొండ ప్రిన్సిపాల్ గా నియమించాలని, లాంగ్ లీవ్, పైరవీల ద్వారా వచ్చే వారికి అవకాశం ఇవ్వరాదని వారు డిమాండ్ చేస్తున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
బుధవారం,
సెప్టెంబర్ 30 2026


# అక్కడ మెడల్ సాధిస్తే ఆ ఫీలింగే వేరు.




ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్టు ప్రాతినిధ్యం, అక్కడ పతకం గెలుచుకోవడంలో ఉన్న ప్రత్యేకత గురించి భారత లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మనసులోని మాట బయటపెట్టారు. సాధారణ ద్వైపక్ష సిరీస్‌లు, ప్రపంచ కప్‌లకు, ఏషియన్ గేమ్స్‌కు మధ్య తేడా ఏమిటో ఆయన వివరించారు. ఎప్పుడూ సాధారణంగా బీసీసీఐ తరఫున ఆడే క్రికెటర్లు ఇలాంటి బహుళ క్రీడా టోర్నమెంట్‌లలో నేరుగా దేశం కోసం బరిలోకి దిగుతారని తెలిపారు. మెడల్ గెలిచి పోడియంపై నిలబడే ఆ క్షణం జీవితంలో ఎప్పటికీ మరువలేని అరుదైన అనుభూతిని ఇస్తుందని బిష్ణోయ్ స్పష్టం చేశారు.రవి బిష్ణోయ్ మాట్లాడుతూ.. సాధారణ క్రికెట్ టోర్నమెంట్‌లలో ఆడినప్పటికీ, ఏషియన్ గేమ్స్ లాంటి పెద్ద వేదికలపై పతకం సాధించడం చాలా భిన్నమైన అనుభవమని చెప్పారు. ఇక్కడ సాధారణంగా ఆడే బోర్డు కోసం కాకుండా, నేరుగా దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తామని తెలిపారు. గెలిచిన తర్వాత మెడల్‌ను గలలో వేసుకుని పోడియంపై నిలబడే ఆ వెలకట్టలేని అనుభూతి మాటల్లో చెప్పలేమని పేర్కొన్నారు. క్రికెటర్లకు ఇలాంటి అరుదైన అవకాశాలు చాలా తక్కువగా వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన భారత జట్టు ప్రయాణ విశేషాలను బిష్ణోయ్ పంచుకున్నారు. టోక్యో నుంచి నగోయా వరకు బుల్లెట్ రైలులో ప్రయాణించడం తమకు సరికొత్త అనుభూతిని ఇచ్చిందని చెప్పారు. కేవలం 1.13గంటల్లోనే ఏకంగా 400 కిలోమీటర్ల దూరాన్ని చుట్టేయడం అద్భుతంగా అనిపించిందని తెలిపారు. జపాన్‌కు రావడం ఇదే మొదటిసారి కావడంతో ఆ దేశ ప్రయాణ సౌకర్యాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.అఫ్గానిస్తాన్ జాతీయ జట్టుతో జరగాల్సిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. అయితే టోర్నమెంట్‌లో మెరుగైన ర్యాంకింగ్స్ కలిగి ఉండటంతో భారత జట్టు నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ విషయమై రవి బిష్ణోయ్ స్పందిస్తూ, మ్యాచ్ వర్షం పాలవడం కాస్త నిరాశ కలిగించిందని చెప్పారు. రాబోయే మ్యాచ్‌లలో మైదానంలోకి దిగి తమ అద్భుతమైన ఆటతీరుతో జపాన్ ప్రేక్షకులను అలరిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.క్రికెట్ మ్యాచ్‌లు లేని సమయాలలో ఇతర క్రీడలను నేరుగా తిలకించేందుకు భారత ఆటగాళ్లు ఆసక్తిగా ఉన్నట్లు బిష్ణోయ్ వెల్లడించారు. ఏషియన్ గేమ్స్ వంటి పెద్ద వేదికలపై ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే వివిధ ఆటలను ప్రత్యక్షంగా చూసే అవకాశం దొరుకుతుందని చెప్పారు. తాము బస చేసిన ప్రాంతానికి ఆట జరిగే వేదిక కొంత దూరంలో ఉన్నప్పటికీ, ఖాళీ సమయాల్లో ఇతర క్రీడా ఈవెంట్లను చూసేందుకు తప్పకుండా ప్రయత్నిస్తామని ఆయన వివరించారు. ఈ ఏషియన్ గేమ్స్ టోర్నమెంట్‌లో శ్రేయస్ అయ్యర్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. రెగ్యులర్ హెడ్ కోచ్ గౌతమ్

# సామాన్యులకు మరో దెబ్బ.. భారీగా పెరిగిన బియ్యం ధరలు.. కొంపముంచిన ఎల్‌నీనో.



సామాన్యులకు మరో షాక్ తగిలింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేకపోవడం వల్ల రైతులు క్రాప్ హాలీడే ప్రకటిస్తున్నారు. పంటల సాగు భారీగా తగ్గిపోవడం వల్ల నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నాయి. గత కొద్ది నెలలుగా నిత్యావసర వస్తువుల ధరలు కొండెక్కుతున్నాయి. పాలు, షుగర్, వంట నూనె, ఉల్లిపాయల వంటి నిత్యావసర సరుకుల ధరలు గత కొంతకాలంగా ఆకాశాన్నంటుతున్నాయి. అయితే వాటితో పాటు బియ్యం ధరలు కూడా పెరుగుతున్నాయి. గత మూడు నెలల వ్యవధిలో బియ్యం ధరలు గణనీయంగా పెరిగి సామాన్యుడిపై పెనుభారాన్ని మోపుతున్నాయి. కిలో బియ్యంపై రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. ప్రస్తుతం సన్నబియ్యం ధర కిలో రూ.70 పలుకుతుండగా.. నాణ్యమైన బియ్యం కోసం రూ.80పైగా చెల్లించాల్సి వస్తోంది.ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు ధరల పెరుగుదలకు కారణంగా చెప్పవచ్చు. ఎల్‌నినో ప్రభావం వల్ల తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, తమిళనాడులో వర్షాలు తక్కువగా పడతాయని వాతావరణశాఖ అధికారులు ముందే హెచ్చరించారు. ఫలితంగా వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడు లక్షల ఎకరాల మేరకు వరి సాగు విస్తీర్ణం తగ్గింది. తెలంగాణలోనూ సకాలంలో వర్షాలు లేకపోవడం, భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల చాలామంది రైతులు వరి సాగుకు దూరమయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 40 శాతానికి పైగా పంటలు ఎండిపోయాయి. మహారాష్ట్రలో ఐదు లక్షల ఎకరాలకు పైగా వరి విస్తీర్ణం తగ్గింది. కావేరి బేసిన్లలో నీటి కొరత కారణంగా కర్ణాటకలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారు. తుంగభద్ర పరివాహక ప్రాంతంలో 60 శాతం వరి పండే ప్రాంతాల్లో నాట్లు వేయలేకపోయారు.దేశవ్యాప్తంగా దాదాపు 397 జిల్లాల్లో వర్షాల కొరత కారణంగా ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతింది. కేంద్ర వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం.. బియ్యం ఉత్పత్తి ఐదు నుంచి ఏడు శాతం తగ్గింది. అంటే 12 మిలియన్ టన్నుల వరకు తగ్గవచ్చని అంచనా. దిగుబడి తగ్గడం వల్ల బియ్యం నిల్వలు తగ్గి మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుంచి

# వెస్టిండీస్‌పై సిక్సర్ల వర్షం.. తన రికార్డును తానే బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ



భారత క్రికెట్ రికార్డుల వీరుడు విరాట్ కోహ్లీ మైదానంలో మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆయన, తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 సిక్సర్లు బాదారు. ఈ భారీ సిక్సర్ల మోతతో కోహ్లీ తన కెరీర్‌లో వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన పాత రికార్డును తలకిందులు చేశారు. మూడేళ్ల క్రితం తాను సృష్టించిన రికార్డును అధిగమించి క్రికెట్ ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యపరిచారు.మూడేళ్ల పాత రికార్డు బ్రేక్గతంలో ఎన్నో చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ, హోబర్ట్ వేదికగా మలింగ బౌలింగ్‌లో చెలరేగిన మ్యాచ్‌లో గానీ, పాకిస్థాన్ పై 183 పరుగుల వీరవిహారం చేసిన మ్యాచ్‌లో గానీ ఇన్ని సిక్సర్లు బాదలేదు. కానీ తాజాగా తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్‌లో కేవలం 88 బంతుల్లో 139 పరుగులు సాధించిన ఆయన ఏకంగా 9 సిక్సర్లు కొట్టారు. దీనిద్వారా ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో తాను సాధించిన అత్యధిక సిక్సర్ల రికార్డును తానే స్వయంగా బద్దలు కొట్టారు.తిరువనంతపురం ప్రత్యేక అనుబంధం తిరువనంతపురం మైదానం కోహ్లీ బ్యాటింగ్‌కు ఎంతగానో సరిపోతుందనేది ఈ గణాంకాల ద్వారా మరోసారి నిరూపితమైంది. సరిగ్గా మూడేళ్ల క్రితం అంటే 2023 సంవత్సరంలో శ్రీలంకపై ఇదే వేదికపై ఆడిన కోహ్లీ 8 సిక్సర్లు బాదారు. ఇప్పుడు అదే స్టేడియంలో వెస్టిండీస్‌పై 9 సిక్సర్లు కొట్టి తన వ్యక్తిగత రికార్డును మరింత మెరుగుపరుచుకున్నారు. అంతేకాకుండా 2013లో ఆస్ట్రేలియాపై 7 సిక్సర్లు, 2025లో రాంచీలో దక్షిణాఫ్రికాపై 7 సిక్సర్లు బాదిన రికార్డులు ఆయన పేరిట ఉన్నాయి.దూకుడు పెంచిన రన్ మెషిన్టెస్ట్ అలాగే టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్ల నుంచి వైదొందిన తర్వాత విరాట్ కోహ్లీ తన వన్డే ఆడే శైలిని పూర్తిగా మార్చుకున్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఆయన మరింత దూకుడుగా, ఆవేశపూరితంగా బ్యాటింగ్ చేస్తున్నారు. క్రీజులో కుదురుకున్న తర్వాత బౌలర్లపై విరుచుకుపడుతూ భారీ షాట్లు బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దూకుడే ఆయనను వన్డేల్లో సరికొత్త శిఖరాలకు చేర్చుతోంది.అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తివెస్టిండీస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదడం ద్వారా విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌లో అద్భుతమైన మైలురాయిని తాకారు. ఈ మ్యాచ్‌తో ఆయన అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగుల ఘనతను సాధించారు. అంతేకాకుండా తన ఖాతాలో మొత్తం 86 శతకాలను చేర్చుకున్నారు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 100 సెంచరీల చారిత్రాత్మక రికార్డుకు కోహ్లీ కేవలం 14 శతకాల దూరంలో నిలిచారు.క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలుసచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును విరాట్ కోహ్లీ అందుకోగలరా అనే అంశంపై ఇప్పుడు క్రీడా వర్గాలలో తీవ్ర చర్చ జరుగుతోంది. కోహ్లీ ప్రస్తుతం ప్రదర్శిస్తున్న భీకరమైన ఫామ్ చూస్తుంటే ఆ రికార్డును బద్దలు కొట్టడం ఆయనకు పెద్ద కష్టమేమీ కాదని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. రోజురోజుకూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న రన్ మెషిన్ ఆటతీరు రాబోయే రోజుల్లో క్రికెట్ చరిత్రలో నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మళ్లీ భారీగా పెరుగుతున్న బంగారం ధరలు.



. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంతుందో తెలుసా..?

బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతున్నాయి.. ఇటీవల తగ్గి కాస్త ఊరటనిచ్చిన పసిడి ధరలు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులతో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నట్లు మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలతో గోల్డ్ రేట్లపై తీవ్ర ప్రభావం చూపుతుందని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే.. రెండు రోజులుగా తగ్గిన బంగారం ధరలు.. బుధవారం తులంపై రూ.900ల వరకు పెరిగాయి.. తాజాగా పసిడి ధరలు పెరిగాయి.. అయితే.. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం (సెప్టెంబర్ 24) ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల గోల్డ్ పై రూ.10 మేర పెరిగి ధర రూ.1,54,210 గా ఉది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధరపై రూ.10 పెరిగి.. రూ.1,41,360 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 తగ్గి.. రూ.2,49,900 గా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,54,360, 22 క్యారెట్ల ధర రూ.1,41,510 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,54,190, 22 క్యారెట్ల ధర రూ.1,41,340 ఉంది. వెండి కిలో ధర రూ.2,54,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,54,210, 22 క్యారెట్ల ధర రూ.1,41,360 ఉంది. వెండి కిలో ధర రూ.2,49,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఫిక్సింగ్ ఆరోపణలపై CSK సీరియస్.. కీలక నిర్ణయాలు?




భారతీయ క్రికెట్ వర్గాలలో ప్రస్తుతం మ్యాచ్ ఫిక్సింగ్ వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రముఖ మీడియా సంస్థ నిర్వహించిన సీక్రెట్ స్టింగ్ ఆపరేషన్ కారణంగా ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (ఖ్రూా), ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) ఫ్రాంచైజీ పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ పరిణామంతో క్రికెట్ బోర్డులతో పాటు ఫ్రాంచైజీ యాజమాన్యాలు కూడా అప్రమత్తమయ్యాయి. ఆట పవిత్రతను కాపాడేందుకు సంబంధిత వర్గాలు కఠిన చర్యలకు ఉపక్రమిస్తున్నాయి.తెహల్కా స్టింగ్ ఆపరేషన్‌లో వచ్చిన సంచలన ఆరోపణల ప్రకారం.. సీఎస్కే జట్టుకు చెందిన ఒక ఆటగాడు దేశీయ క్రికెట్ మాజీ ఆటగాడికి ఇన్‌సైడ్ సమాచారాన్ని లీక్ చేస్తున్నట్లు తేలింప్రకారం.. సీఎస్కే జట్టుకు చెందిన ఒక ది. ఈ సమాచారాన్ని లండన్‌లోని బుకీలకు భారీ మొత్తానికి విక్రయించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ సెప్టెంబర్ 25న జరగనున్న వార్షిక సాధారణ సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చించాలని నిర్ణయించింది. అవినీతి నిరోధక కార్యకలాపాలను కఠినతరం చేయడంపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.ఈ ఆరోపణల ప్రకారం.. మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందే ప్లేయింగ్ 11 వివరాలు, ఇతర కీలక సమాచారాన్ని సేకరించి బుకీలకు చేరవేశారు. దీని ద్వారా సుమారు 3 కోట్ల రూపాయల వరకు చేతులు మారినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే 2026 సీజన్ కోసం ఆ ఆటగాడిని నేరుగా ఎంపిక చేయనప్పటికీ, అంతర్గత సమాచారాన్ని సేకరించే వనరుగా ఉపయోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ తీవ్రమైన పరిణామాలతో సీఎస్కే మేనేజ్‌మెంట్ అంతర్గత విచారణకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారంఈ వివాదంలో తన పేరు వినిపించడంతో ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో సెంట్రల్ డెల్లీ కింగ్స్ తరఫున ఆడిన వంశీ బేడి స్పందించారు. మాజీ రంజీ క్రికెటర్ రచిత్ భాటియా పేర్కొన్న స్టింగ్ ఆపరేషన్‌లో తన ప్రమేయం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ఎలాంటి ఫిక్సింగ్ కార్యకలాపాలలో పాల్గొనలేదని సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చారు. గతంలో 2025 ఐపీఎల్‌లో సీఎస్కే జట్టులో భాగమైన వంశీ బేడి, తనపై వస్తున్న నిరాధార ఆరోపణలను ఖండించారు. ఈ ఉదంతంపై బీసీసీఐ, యాంటీ కరప్షన్ యూనిట్ మరింత లోతుగా విచారణ జరిపే

# ఇంట్లోనే ఎస్‌బీఐ ఈకేవైసీ చేసుకోవడం ఎలా? ఈ లింక్‌లను మాత్రం క్లిక్ చేయొద్దు




ఎస్‌బీఐ ఖాతాదారులు తమ ఖ్జ (ఖఅశీష ¯శీబతీ జబర్శీఎవతీ) వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం అవసరం. ప్రస్తుతం ఉన్న ఖాతాకు =వ-ఖ్జ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లకుండానే అధికారిక ఆన్‌లైన్ మార్గాల్లో ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉంటుంది. అయితే కేవైసీ పేరుతో వచ్చే నకిలీ ాామీాలు, వాట్సాప్ మెసేజ్‌ల విషయంలో ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా స్వయంగా ఎస్‌బీఐ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించడం సురక్షితమని ఎస్‌బీఐ సూచిస్తోందిఒక కుటుంబంలో ఒకటి కంటే ఎక్కువ రేషన్ కార్డులు ఉండవచ్చా?11న స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు.. కారణం కొత్త ఇల్లు నిర్మించేటప్పుడు పునాది లెవల్ వరకు ఎంత ఖర్చు ? ఆండ్రాయిడ్ లోగో ఆకుపచ్చ రోబోట్‌లా ఎందుకు ఉంటుంది?

ఎంచుకోండి: అందుబాటులో ఉన్న ఆప్షన్లలో కేవైసీ అప్‌డేట్ కేవైసీ అనే ఆప్షన్‌ను ఎంచుకోండి.అవసరమైన వివరాలు ఇవ్వండి: అవసరమైతే మీను నమోదు చేసి, స్క్రీన్‌పై కనిపించే కేవైసీ వివరాలను పరిశీలించండి. మార్పులు ఉంటే వాటిని అప్‌డేట్ చేయాలి.అవసరమైన పత్రాలు సమర్పించండి: మీ కేవైసీలో ఏ వివరాలను మార్చుతున్నారనే దానిపై ఆధారపడి సంబంధిత పత్రాలను సమర్పించాల్సి రావచ్చు. ధృవీకరించండి: వివరాలను పరిశీలించిన తర్వాత రిక్వెస్ట్‌ను సబ్మిట్ చేసి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ్రూతో వెరిఫికేషన్ పూర్తి చేయాలి.

ఎస్‌బీఐ పరిశీలన తర్వాత కేవైసీ అప్‌డేట్: మీరు సమర్పించిన వివరాలను బ్యాంక్ పరిశీలించిన తర్వాత ఖ్జ రికార్డుల్లో అప్‌డేట్ చేస్తుంది.కొన్ని సందర్భాల్లో ఎస్‌బీఐ అధికారిక కేవైసీ అప్‌డేట్ సదుపాయం ద్వారా కూడా మీ వివరాలను గుర్తించి కేవైసీ ప్రక్రియను కొనసాగించవచ్చు. ఇందులో పుట్టిన తేదీ, పాన్, సీఐఎఫ్ నంబర్ లేదా అకౌంట్ నంబర్ వంటి వివరాలతో గుర్తింపు ప్రక్రియ ఉండవచ్చు.ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా..ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ను ఉపయోగించే రిటైల్ కస్టమర్లు అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌లోకి లాగిన్ అయి ఖ్జ లేదా ఖ్జ ఖజూ్ఞవకు సంబంధించిన ఆప్షన్ కోసం చూడవచ్చు. సాధారణంగా కేవైసీ కోసం అడిగే పత్రాలను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.:ఏ వివరాలను అప్‌డేట్ చేస్తున్నారనే దానిపై పత్రాల అవసరం ఆధారపడి ఉంటుంది. పత్రాల్లో పాస్‌పోర్ట్, ఓటర్ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అధికారిక పత్రాలు ఉన్నాయి.మోసాల విషయంలో జాగ్రత్త:మీకు వంటి మెసేజ్‌లు లేదా ద్వారా వచ్చినా ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని ఎస్‌బీఐ హెచ్చరిస్తోంది. అలాగే తెలియని లింక్‌పై క్లిక్ చేయవద్దు. ఆ లింక్ ద్వారా మీ లాగిన్ వివరాలు, ్రూ, కార్డు వివరాలు లేదా ఇతర బ్యాంకింగ్ సమాచారం దొంగిలించే అవకాశం ఉంటుంది.

బుధవారం,
సెప్టెంబర్ 30 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# డైరెక్టర్ పూరి జగన్నాథ్ పుట్టిన రోజు స్పెషల్.



డైరెక్టర్ పూరి జగన్నాథ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో డైరెక్టర్ అన్న పదానికి సరికొత్త నిర్వచనం ఇచ్చారాయన. ముఖ్యంగా ఆయన సినిమాల్లో హీరోలను చూపించే తీరు నెక్స్ట్ లెవెల్ లో ఉంటుంది. ఈ కారణంగానే స్టార్ హీరోల దగ్గరి నుంచి యంగ్ హీరోల వరకు ఒక్కసారైనా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. బద్రి మొదలుకుని టెంపర్ వరకు పూరి కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి. ఈ కారణంగానే స్టార్ హీరోల దగ్గరి నుంచి యంగ్ హీరోల వరకు ఒక్కసారైనా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. బద్రి మొదలుకుని టెంపర్ వరకు పూరి కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలు ఉన్నాయి.

ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, అమ్మానాన్నా ఓ తమిళ అమ్మాయి, పోకిరి, దేశముదురు, చిరుత, బుజ్జిగాడు, నేనింతే, గోలిమార్, బిజినెస్ మ్యాన్, ఇద్దరమ్మాయిలతో టెంపర్.. ఇలా ఎన్నో హిట్ సినిమాలు పూరి ఖాతాలో ఉన్నాయి. ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం, ఇడియట్, అమ్మానాన్నా ఓ తమిళ అమ్మాయి, పోకిరి, దేశముదురు, చిరుత, బుజ్జిగాడు, నేనింతే, గోలిమార్, బిజినెస్ మ్యాన్, ఇద్దరమ్మాయిలతో టెంపర్.. ఇలా ఎన్నో హిట్ సినిమాలు పూరి ఖాతాలో ఉన్నాయి. అయితే గత కొన్నేళ్లుగా పూరీకి సాలిడ్ హిట్ పడడం లేదు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతితో కలిసి స్లమ్ డాగ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడీ డ్యాషింగ్ డైరెక్టర్. అయితే గత కొన్నేళ్లుగా పూరీకి సాలిడ్ హిట్ పడడం లేదు. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతితో కలిసి స్లమ్ డాగ్ అనే సినిమాను తెరకెక్కిస్తున్నాడీ డ్యాషింగ్ డైరెక్టర్. దిలా ఉంటే సోమవారం (సెప్టెంబర్ 28) పూరి జగన్నాథ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. దిలా ఉంటే సోమవారం (సెప్టెంబర్ 28) పూరి జగన్నాథ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక పూరీ కూతురు పవిత్ర కూడా సోషల్ మీడియా వేదికగా తన తండ్రికి బర్త్ డే విషెస్ చెప్పింది. ఇదే క్రమంలో వివిధ సందర్భాల్లో తన తండ్రితో కలిసున్న పలు త్రో బ్యాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక పూరీ కూతురు పవిత్ర కూడా సోషల్ మీడియా వేదికగా తన తండ్రికి బర్త్ డే విషెస్ చెప్పింది. ఇదే క్రమంలో వివిధ సందర్భాల్లో తన తండ్రితో కలిసున్న పలు త్రో బ్యాక్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

## రాయవలస సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్.. హీరోగా వస్తోన్న కార్తిక్ జయంతి..



టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరో పక్కా మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది. నూతన నటుడు కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్న చిత్రం 'రాయవలస' . ఇప్పటికే విడుదలైన టీజర్‌తో మంచి అంచనాలను పెంచేసిన ఈ చిత్ర బృందం, తాజాగా ఒక శక్తివంతమైన పోస్టర్‌ను విడుదల చేస్తూ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించింది. విడుదల తేదీని వెల్లడిస్తూ మేకర్స్ వదిలిన పోస్టర్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఇందులో హీరో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని అమ్మవారి విగ్రహం ముందు నిలబడి ఉన్న లుక్ అత్యంత పవర్‌ఫుల్‌గా, ఆధ్యాత్మిక మరియు మాస్ ఎలిమెంట్స్ కలయికగా ఉంది. ఈ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. హీరో కార్తిక్ జయంతిని కథానాయకుడిగా పరిచయం.. ఆయన తల్లి రాధిక జయంతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రేసన్ ప్రొడక్షన్స్ పతాకంపై గోపీకృష్ణ జె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాయలసీమ నేపథ్యంతో కూడిన వైల్డ్ అండ్ ఎమోషనల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ 'రాయవలస' చిత్రాన్ని నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. డెబ్యూ హీరో అయినా కార్తిక్ మాస్ లుక్స్, పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో శ్రీష నులు హీరోయిన్ గా నటిస్తోంది. అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్ వంటి సీనియర్ నటులతో పాటు త్రినాధ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అర్జున్ బాలా సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు లిరిక్స్ అందించగా, రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, కార్తిక్ జయంతి వంటి ప్రముఖ గాయకులు పాటలను ఆలపించారు. భావోద్వేగం, యాక్షన్, సంగీతం కలగలిపిన కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా "రాయవలస" ప్రేక్షకులను అలరించనుంది.

## ఆ హీరోయిన్ డెడికేషన్‌కి ఫిదా.. బంపర్ ఆఫర్ ఇచ్చిన త్రివిక్రమ్..



టాలీవుడ్ ఇండస్ట్రీలో విక్టరీ వెంకటేష్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. తాజాగా ఈ సినిమాలోని ఒక ప్రత్యేక గీతం, అందులో నటి డింపుల్ హయతి చూపిన అంకితభావం ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో రూపొందించిన 'నారాయణమ్మ' అనే ఫోక్-బీట్ సాంగ్ సినిమాకి ప్రధాన హైలైట్‌గా నిలవబోతుందని తెలుస్తోంది. ఈ పాటలో డింపుల్ హయతి తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో, ఎనర్జిటిక్ స్టెప్పులతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే, ఈ పాట షూటింగ్ సమయంలో డింపుల్ పడ్డ కష్టం, ఆమె చూపిన డెడికేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ చిత్రంలో రూపొందించిన 'నారాయణమ్మ' అనే ఫోక్-బీట్ సాంగ్ సినిమాకి ప్రధాన హైలైట్‌గా నిలవబోతుందని తెలుస్తోంది. ఈ పాటలో డింపుల్ హయతి తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తో, ఎనర్జిటిక్ స్టెప్పులతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే, ఈ పాట షూటింగ్ సమయంలో డింపుల్ పడ్డ కష్టం, ఆమె చూపిన డెడికేషన్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏమాత్రం అలసిపోకుండా సాంగ్ పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేశారట. తాజాగా నారాయణమ్మ సాంగ్ రిలీజ్ వేడుకలో ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డింపుల్ హయతి పనితీరును, అంకితభావాన్ని కొనియాడారు. డింపుల్ హయతి పడిన కష్టాన్ని, ఆమె నటనపై చూపిన శ్రద్ధను చూసి మురిసిపోయిన త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారుఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, ఏమాత్రం అలసిపోకుండా సాంగ్ పర్ఫెక్ట్‌గా వచ్చే వరకు ఆమె రిహార్సల్స్ చేశారట. తాజాగా నారాయణమ్మ సాంగ్ రిలీజ్ వేడుకలో ప్రముఖ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డింపుల్ హయతి పనితీరును, అంకితభావాన్ని కొనియాడారు. డింపుల్ హయతి పడిన కష్టాన్ని, ఆమె నటనపై చూపిన శ్రద్ధను చూసి మురిసిపోయిన త్రివిక్రమ్




## నయనతార పిల్లల బర్త్ డే సెలబ్రేషన్స్.

సౌతిండియన్ లేడీ సూపర్ స్టార్ నయనతార క్రేజ్, స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 40 ఏళ్లు దాటినా హీరోయిన్ గా బిజీ బిజీగా ఉంటోందీ అందాల తార. వరుసగా సినిమాలు చేస్తూ కుర్ర హీరోయిన్లకు గట్టి పోటీ నిస్తోంది ఇటీవలే యశ్ నటించిన టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటించింది నయనతార. భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే ఉన్నంతలో నయనతార పాత్రకు మంచి పేరే వచ్చింది. ఇటీవలే యశ్ నటించిన టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' సినిమాలో ఓ కీలక పాత్రలో నటించింది నయనతార. భారీ అంచనాలతో రిలీజైన ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే ఉన్నంతలో నయనతార పాత్రకు మంచి పేరే వచ్చింది. ఇక టాక్సిక్ సినిమాకు భిన్నంగా హాయ్ అనే రొమాంటిక్ లవ్ స్టోరీలో హీరోయిన్ గా నటించింది నయనతార. కెవిన్ ఇందులో హీరోగా నటించాడు. థియేటర్లలో యావరేజ్ గా నిలిచిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు ఓటీటీలో ట్రెండ్ అవుతోంది

ఇక టాక్సిక్ సినిమాకు భిన్నంగా హాయ్ అనే రొమాంటిక్ లవ్ స్టోరీలో హీరోయిన్ గా నటించింది నయనతార. కెవిన్ ఇందులో హీరోగా నటించాడు. థియేటర్లలో యావరేజ్ గా నిలిచిన ఈ లవ్ స్టోరీ ఇప్పుడు ఓటీటీలో ట్రెండ్ అవుతోంది సినిమాల సంగతి పక్కన పెడితే.. తాజాగా తన ఇద్దరు పిల్లలు ఉలగం, ఉయిర్ ల నాలుగో పుట్టిన రోజును గ్రాండ్ గా సెలబ్రేట్ చేసింది నయనతార. జంగిల్ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ బర్త్ డే పార్టీలో ఇద్దరు పిల్లలు ఎంతో క్యూట్ గా

## ఇలా నిలదొక్కుకోవడం అంటే మామూలు విషయం కాదు



అంతేకాకుండా, ఉదయభాను తన తండ్రి గొప్ప వారసత్వం గురించి అనేక విషయాలు పంచుకున్నారు. తన తండ్రి కలం పేరు కూడా ఉదయభాను అని, ఆయన కోహెడ్‌లో విగ్రహం ఉన్న గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఒక వ్యక్తికి ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా ఊర్లో విగ్రహం పెట్టడం అసాధ్యమని, ఇది తన తండ్రి గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఉదయభాను అన్నారు. తన తండ్రి రాసిన కవితలన్నీ బయటకు వచ్చి ఉంటే బాగుండేదని, అయితే తాను చిన్నప్పుడే నాన్నకి దూరమవడం వల్ల వాటిని భద్రపరచలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కవితలు విప్లవాత్మకంగా ఉండేవని, అప్పటి పెత్తనం, దొరల మీద ఆయన కవితలు రాసేవారని, ఊరంతా కూర్చొని ఆయన కథలు వినేదని ఊరి ప్రజలు తనకు చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి గురించి ఒక జ్ఞాపకాన్ని కూడా ఉదయభాను పంచుకున్నారు. ఒక బాపు, రాములు మామ అని పిలవమనే వ్యక్తి, ఒకరోజు తమ ఇంటికి వచ్చి, చిన్నపిల్ల అయిన ఉదయభాను కాళ్ళు పట్టుకొని ముద్దు పెట్టుకున్నాడని, ఆమె వేలును తన తండ్రి వేలితో పోల్చుకొని "నాన్న కాళ్ళు, నాన్న కాళ్ళు" అని ఏడ్చాడని తెలిపారు. ఇది తన తండ్రి పట్ల ప్రజలకు ఉన్న ఆదరాభిమానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. తన తండ్రి దాదాపు 150 ఎకరాల భూమిని గ్రామానికి దానం చేశారని, ఆయన ఒక జమీందారని ఊరి ప్రజలు చెప్పేవారని ఉదయభాను వెల్లడించారు. ఆయనకు ఉన్న భావజాలమే ఆ దానానికి కారణమని, అయితే తమ కుటుంబం ఆ ఆస్తి నుంచి ఒక్క చిల్లిగవ్వ కూడా తీసుకోలేదని ఉదయభాను స్పష్టం చేశారు.

## 16 ఏళ్లకే చేదు అనుభవం.. బీ గ్రేడ్ సినిమాలు.



సినీ, టెలివిజన్ రంగంలో కనిపించే స్టార్‌డమ్ వెనుక ఎన్నో కష్టాలు, కన్నీళ్లు, అవమానాలు దాగి ఉంటాయి. తెరపై ఎంతో సంతోషంగా కనిపించే నటీనటులు.. తమ కెరీర్ ప్రారంభంలో ఎన్నో చేదు అనుభవాలను ఎదుర్కొంటుంటారు. ముఖ్యంగా అవకాశాల కోసం ప్రయత్నించే సమయంలో కొందరు ఎదుర్కొనే పరిస్థితులు ఆందోళన కలిగిస్తుంటాయి. ఇలాంటి అనుభవాలను చాలామంది తారలు సంవత్సరాల తర్వాత బయటపెడుతున్నారు. తాజాగా టెలివిజన్ నటి, బిగ్ బాస్ ఫేమ్ రష్మీ దేశాయ్ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన ఓ భయానక సంఘటనను గుర్తుచేసుకున్నారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను గుర్తుచేసుకుంటూ తాను ఎంత భయపడ్డానో వివరించారు. రష్మీ దేశాయ్ చెప్పిన వివరాల ప్రకారం.. కెరీర్ ప్రారంభంలో ఆమెను ఓ ఆడిషన్ కోసం పిలిచారు. అవకాశంపై ఆశతో అక్కడికి వెళ్లిన ఆమెకు అక్కడ ఊహించని పరిస్థితి ఎదురైంది. ఆ ప్రదేశంలో తనతో పాటు మరెవరూ లేకపోవడంతో అనుమానం కలిగిందని ఆమె తెలిపారు. కేవలం 16 ఏళ్ల వయసులోనే ఓ ఆడిషన్‌కు వెళ్లిన సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. ఆ ఘటనను

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224